www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 129 బుధవారం, సెప్టెంబర్ 23, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం: కేటీఆర్

- ముగ్గురు చిన్నారుల మృతి తీవ్ర విషాదం.. మరో 23 మందికి గాయాలు
- ప్రతి బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: కేటీఆర్



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 22 :** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. మరో 23 మంది చిన్నారులు గాయపడిన నేపథ్యంలో వారికి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం మిగతా2లో...

## అట్టడుగు వర్గాల అభివృద్ధే

# ప్రభుత్వ లక్ష్యం

- దళితులు, ఆదివాసీలు, గిరిజనులను దృష్టిలో ఉంచుకునే సంక్షేమ పథకాలు
- పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలి: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** దళితులు, ఆది వాసీలు, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలుపై నిర్వహించిన కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరాగాంధీని దళితులు, ఆదివాసీలు, గిరిజనులు ఇప్పటికీ మరిచిపోలేదని పేర్కొన్నారు. 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదేనని కొనియాడారు. ఆమె స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 31 శాతం మంది లబ్ధిదారులు దళితులేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్టీలకు 17 శాతం ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. మిగతా2లో...



## ఆదిలాబాద్ రిమ్స్‌లో అగ్ని ప్రమాదం

- ఏసీ పేలి ముగ్గురు నవజాత శిశువులు మృతి
- 24 మందికి అస్వస్థత ..ప్రయివేటు ఆస్పత్రులకు తరలింపు
- విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఆస్పత్రిని సందర్శించినవైద్యారోగ్య శాఖ మంత్రి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 22 :** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో సోమవారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. తల్లి గర్భం నుంచి బయటకు వచ్చి కండ్లు కూడా సరిగా తెరవని నవజాత శిశువులు చికిత్స పొందుతున్న ప్రత్యేక నవజాత శిశుసంరక్షణ కేంద్రంలో ఏసీలో షార్ట్‌సర్క్యూట్‌తో పేలుడు సంభవించింది. దీంతో ఒక్కసారిగా మిగతా2లో...

## వందే మాతరం పాడకుంటే జైలు శిక్ష కరెక్ట్ కాదు: సుప్రీంకోర్టు



**హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** జాతీయ గీతం 'వందేమా తరం'ను పూర్తిగా పాడేందుకు అభ్యంతరం వ్యక్తం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వానికి జాతీయ గీతం నిడివి, పరిధిని పెంచేందుకు అధికారం ఉందని, ఇది వ్యక్తిగత, సామూహిక మతస్వేచ్ఛను మిగతా2లో...

## ఒప్పందాన్ని తిరస్కరిస్తే .. ఇరాన్‌ను నాశనం చేస్తాం

- ఐరాస జనరల్ అసెంబ్లీలో ట్రంప్ బెదిరింపు



**న్యూయార్క్ సెప్టెంబర్ 22 :** పశ్చిమాసియాలో యుద్ధం ముగింపుపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై దాడులను పునఃప్రారంభించాలా వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకో వాల్సి ఉందన్నారు. నవంబర్ 3న జరిగే మధ్యంతర ఎన్నికల మిగతా2లో...

## అక్రమాస్తుల కేసులో నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ అరెస్ట్



**హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ ఎన్. లక్ష్మీభాస్కర్‌ను అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు మంగళవారం అరెస్ట్ చేశారు. కాసేపట్లో ఆయనను కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ రోజు ఉదయం నుంచి హైదరాబాద్ ఎర్రగడ్డలోని లక్ష్మీభాస్కర్ నివాసంతో పాటు మరో 7 ప్రాంతాల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి, మణికొండ, మిగతా2లో...

## అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల

# ప్రదానోత్సవం

- దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న అనంత్ నాగ్
- ఉత్తమ నటుడి అవార్డును అందుకున్న మమ్ముట్టి, కార్తిక్ ఆర్యన్
- 'కల్కి 2898 ఏడీ'కి రెండు జాతీయ అవార్డులు
- తెలుగు సినిమాలు 'పుష్ప 2', 'కమిటీ కుర్రోళ్లు', '35.. చిన్న కథ కాదు', 'లక్కీ భాస్కర్'కు అవార్డులు





**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 :** ప్రతిష్ఠాత్మకమైన 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో తారల తళుకుబెళుకుల మధ్య అంగ రంగ వైభవంగా జరిగింది. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వేదికగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పలువురు ప్రముఖ సినీ నటులు, సాంకేతిక నిపుణులు పురస్కారాలు అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి, బాలీవుడు నటుడు కార్తిక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నారు. భ్రమయుగం చిత్రానికి మమ్ముట్టిని, చందూ ఛాపియన్ చిత్రానికి కార్తిక్ ఆర్యన్‌ను ఈ అవార్డు వరించింది. ఉత్తమ చిత్రంగా ఆర్టికల్ 370 నిలిచింది. ఈ చిత్రంలో నటించిన యామీ గౌతమ్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. అమరన్ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా రాజ్‌కుమార్ పెరియసామి అవార్డును అందుకున్నారు. సత్తా చాటిన తెలుగు సినిమాలు... జాతీయ అవార్డుల్లో మిగతా2లో...

## మూడు రాష్ట్రాల్లో 12 రాజ్యసభ

# స్థానాలకు ఎన్నికలు




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 :** ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని 12 రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 16న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. వీటిలో యూపీలో 10, ఉత్తరాఖండ్‌లో ఒక స్థానానికి ద్వైవార్షిక ఎన్నికలు, పశ్చిమ బెంగాల్‌లో ఒక స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఎన్నికల నోటిఫికేషన్ సెప్టెంబర్ 29న విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 6 వరకు గడువు విధించారు. అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన, 9న ఉపసంహరణకు గడువు ముగుస్తుంది. అక్టోబర్ 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు మిగతా2లో...

## భారీ వర్షాలు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



2లో

## దసరాకు కొత్త పింఛన్లు

- అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు



2లో

# విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**● యాదాద్రి ప్లాంట్‌లో 4,000 మెగావాట్లకు కేవలం 400 మెగావాట్ల ఉత్పత్తి ● రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం: హరీశ్‌రావు**



**హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ముఖ్యనేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు 7 గంటలకు మించి విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆయన విమర్శించారు. 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ప్రస్తుతం కేవలం 400 మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అవుతోందని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సామర్థ్యం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అవకాశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్టీపీసీ 800 మెగావాట్ల ప్లాంట్‌ను అందిస్తామని ప్రతిపాదించినప్పటికీ ప్రభుత్వం నిరాకరించిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న తక్కువ వోల్టేజీ విద్యుత్ కారణంగా రైతుల వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. రైతులకు నిరంతరాయం గా, నాణ్యమైన విద్యుత్ అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలుగు సినిమాలు సత్తా చాటాయి. 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి రెండు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు లభించాయి. 'కల్కి 2898 ఏడీ' ప్రజాదరణ పొందిన ఉత్తమ చిత్రంగా నిలిచింది. అలాగే సినిమాకు అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టించడంలో కీలక పాత్ర పోషించిన ప్రొడక్షన్ డిజైనర్ నితిన్ జిహానికి బెస్ట్ ప్రొడక్షన్ డిజైనర్ అవార్డు లభించింది. 'కల్కి 2898 ఏడీ' చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్, నిర్మాతలు అశ్వినీదత్, స్వప్నదత్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని అవార్డులు అందుకున్నారు.

'పుష్ప 2' చిత్రానికి ఉత్తమ స్క్రీన్‌ప్లే రైటర్‌గా సుకుమార్ జాతీయ అవార్డును అందుకున్నారు.

ఇక కమిటీ కుర్రోళ్లు, 35.. చిన్న కథ కాదు, లక్కీ భాస్కర్ సహా పలు చిత్రాలు వివిధ విభాగాల్లో మొత్తం 9 అవార్డులను సొంతం చేసుకోవడం విశేషం.

'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి రెండు కేటగిరీల్లో వచ్చిన అవార్డులను మేకర్స్ అందుకున్నారు.

పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి, శ్రీ రాధా దామోదర స్టూడియోస్ తరపున నిహారిక కొణిదెల 'ఉత్తమ తెలుగు చిత్రం' విభాగంలో 'రజత కమలం' అవార్డును స్వీకరించగా, దర్శకుడు యదు వంశీ కూడా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుని అందుకున్నారు.

ఈ చిత్రానికి పి. రవి కుమార్ 'ఉత్తమ మేకప్' అవార్డును అందుకున్నారు.

ఈ వేడుకకు నాగబాబు, పద్మజ కొణిదెల, ఫణి అడపాక తదితరులు హాజరయ్యారు.

# మూడు రాష్ట్రాల్లో 12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ఈసీ ఒక ప్రకటనలో వెల్లడించింది. యూపీలో నవంబర్ 25తో ముగియనున్న 10 మంది రాజ్యసభ సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీరిలో బిజెపికి చెందిన అరుణ్‌సింగ్, గీతా శాక్య, నీరజ్ శేఖర్, బ్రిజ్‌లాల్, బీఎల్ వర్మ, సీమా ద్వివేది, హర్దీప్‌సింగ్ పురి ఉన్నారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రామ్‌గోపాల్ యాదవ్, బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన రామ్‌జీ గౌతమ్ పదవీకాలం కూడా ముగియనుంది. మాజీ ఉపముఖ్యమంత్రి దినేశ్ శర్మ రాజీనామాతో మరో రాజ్యసభ స్థానం సెప్టెంబర్ 11 నుంచి ఖాళీగా ఉంది. అండమాన్-నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైన నేపథ్యంలో ఆయన రాజీనామా అమల్లోకి వచ్చింది. ప్రస్తుత అసెంబ్లీ బలాబలాల ప్రకారం యూపీలో బిజెపి నేతృత్వంలోని కూటమి 8 స్థానాలు, సమాజ్‌వాదీ పార్టీ 2 స్థానాలు గెలుచుకునే అవకాశముందని రాజకీయ లెక్కలు సూచిస్తున్నాయి. దీంతో బీఎస్పీకి రాజ్యసభలో ప్రాతినిధ్యం కోల్పోయే పరిస్థితి ఏర్పడవచ్చు. ఇక ఉత్తరాఖండ్‌లో బిజెపి సభ్యుడు నరేశ్ బన్సాల్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఆ ఒక్క స్థానానికి ఎన్నిక జరగనుంది. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లో నటులు కోయెల్ మల్లిక్‌గా ప్రసిద్ధి చెందిన రుక్మిణి మల్లిక్ జూలై 16న రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికైన సభ్యులు 2032 ఏప్రిల్ 2 వరకు మిగిలిన పదవీకాలాన్ని కొనసాగిస్తారు.

# ఆదిలాబాద్ రిమ్స్‌లో అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

మంటలు చెలరేగడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. వైద్య సిబ్బంది కేకలు వేస్తూ బయటకి వచ్చి ఎస్ఎన్‌సీయూ వార్డులో మంటలు వస్తున్నాయని తెలపడంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆ విభాగానికి చేరుకుని 27 మంది నవజాత శిశువులను కాపాడారు. అందులో ఒకరు అప్పటికే మృతి చెందారు. ఇద్దరు చిన్నారులు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ప్రాణం కోల్పోయారు.

**అర్ధరాత్రి ఉరుకులు పరుగులు** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్)లోని ప్రత్యేక నవజాత శిశుసంరక్షణ కేంద్రంలో సోమవారం 11.45 గంటల సమయంలో కు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ విభాగంలోని రిసెప్షన్ వద్ద ఉన్న ఏసీలో షార్ట్‌సర్క్యూట్‌తో పేలుడు సంభవించింది. అందులోని గ్యాస్ లీకై దట్టమైన పొగ అలుముకుంది. అక్కడున్న వైద్యులు, సిబ్బంది భయంతో పరుగులు తీశారు. దీంతో అక్కడ ఏం జరుగుతుందో తెలియని అయోమయం నెలకొంది. తల్లిదండ్రులు, కుటుంబీకులు కొంత మంది సిబ్బంది లోపలకు వెళ్లి చిన్నారులను ఒక్కొక్కరినీ బయటకు తీసుకొచ్చారు. అప్పటికే చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో తల్లిదండ్రుల రోదనలు, చిన్నారుల ఏడుపులతో ఆ వార్డు దద్దరిల్లింది. మిగతా వార్డుల్ల చికిత్స పొందుతున్న రోగుల సహాయకులు, వైద్య సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. కొంతమంది సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి నవజాత శిశువులను కాపాడారు. అయినప్పటికీ ఓ శిశువు పొగతో ఊపిరాడక ప్రాణం కోల్పోయింది. ప్రమాద తీవ్రత పెరగకుండా ఆ వార్డులో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో ఇంక్యుబేటర్లు పనిచేయడం ఆగిపోయాయి. వెంటిలేటర్లపై ఉన్న నలుగురు చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే అర్ధరాత్రి కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ రిమ్స్‌కు చేరుకుని సంఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులను జిల్లా కేంద్రంలోని ప్రయివేటు చిల్డ్రన్ ఆస్పత్రులకు తరలించారు.

**కండ్లు తెరవక ముందే ఆగిన ఊపిరి** ఇచ్చోడ మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌కు చెందిన సలీంఖాన్(ఫీర్‌ఖాన్)-సబానాఖాన్‌కు శుక్రవారం పాప జన్మించింది. ఏడు నెలలకే పాప జన్మించడంతో ఎస్ఎన్‌సీయూలో ఉంచారు. షార్ట్ సర్క్యూట్‌తో మంట లు వ్యాపించడంతో ఊపిరాడక చిన్నారి మృతి చెందింది. ఇంద్రవెల్లి మండలంలోని గిన్నెరకు చెందిన షేకుబాయి-కుమ్ర దినేష్ దంపతులకు రెండో సంతానంగా ఆడబిడ్డ జన్మించింది. ఎనిమిది నెలలకే బిడ్డ పుట్టడంతో ఎస్ఎన్‌సీయూలో ఉంచారు. పొగ వల్ల అస్వస్థతకు గురైన చిన్నారిని ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన సబా సమ్రిన్-తౌఫిక్ దంపతులకు రెండో సంతానంగా ఆడబిడ్డ జన్మించింది. బరువు 1100 గ్రాములే ఉండటంతో ఎస్ఎన్‌సీ యూలో ఉంచారు. పొగతో ఊపిరాడక చిన్నారి అస్వస్థతకు గురైంది. మొదట జిల్లా కేంద్రంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం నిర్మల్, అక్కడి నుంచి నిజామాబాద్‌కు తరలించారు. అక్కడికి చేరుకునే సమయంలోనే చిన్నారి మృతిచెందింది.

**సమగ్ర విచారణ చేపడతాం : మంత్రి దామోదర రాజనర్సింహ** వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా జడ్ చోంగ్తూ, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో మంగళవారం రిమ్స్‌కు చేరుకున్నారు. ఎస్ఎన్‌సీయూతో పాటు పలు వార్డులను పరిశీలించారు. రిమ్స్ అగ్నిప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని తెలిపారు. దాదాపు గంటకుపైగా పలువురు రోగులతో మాట్లాడి సంఘటన తీరు అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రికల్, ఫైర్, సివిల్ స్ట్రక్చర్ ఆడిట్‌లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. వారం రోజుల్లో అందే నివేదిక ఆధా రంగా తగు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా 150 పడకలతో కూడిన మాతా శిశుసంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు చేప డతామన్నారు. వంద రోజుల్లో రిమ్స్ ప్రక్షాళన చేపట్టి రూపురేఖలు మార్చుతామన్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని చెప్పారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని వివరించారు. తెలంగాణలో 3 కోట్ల 48 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని సీఎం తెలిపారు. సన్నబియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మెరుగైన భోజనం అందించగలుగుతున్నామని చెప్పారు. ఈ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. బాధితులకు అందించాల్సిన నష్టపరిహారాన్ని బడ్జెట్‌తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. "చదువొక్కటే జీవితాలను మారుస్తుంది. అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే సమస్య పరిష్కారం కాదు. పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించండి. రాజకీయాలకు అతీతంగా ఈ వర్గాల అభివృద్ధికి కృషి చేద్దాం. ఈ ప్రభుత్వం మీది.. మీ కోసం పనిచేస్తుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

# రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కారణంగానే ఇంతటి దుర్ఘటన చోటుచేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. అభంశుభం తెలియని చిన్నారులు అన్యాయంగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ వైద్య రంగం నిర్లక్ష్యానికి గురైందని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రిమ్స్ ఆస్పత్రిలోని పరిస్థితులపై జిల్లా స్థాయి బీఆర్ఎస్ నాయకులు పలుమార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించినప్పటికీ చర్యలు తీసుకోలేదని కేటీఆర్ పేర్కొన్నారు. పిల్లల వార్డులో అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు ఉండాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ పర్యవేక్షణ లోపించిందని ఆరోపించారు. కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర ఘటన చోటుచేసుకుందని విమర్శించారు. ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను నిపుణులతో తక్షణమే తనిఖీ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. విద్యుత్, అగ్నిమాపక, భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నారులను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కేటీఆర్ కోరారు. మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# వందే మాతరం పాడకుంటే జైలు శిక్ష కరెక్ట్ కాదు: సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఉల్లంఘించదని తెలిపింది. వందేమాతరంలోని ఒకటి లేదా అన్ని చరణాలను పాడటానికి అభ్యంతరం తెలిపేవారిని శిక్ష?ర్హమైన పరిణామాలకు గురిచేయకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం పేర్కొంది. ఇక్కడ జాతీయ గీతం ఏమిటనేది వివాదాస్పదం కాదని, జాతీయ గీతం ఎలా ఉండాలి, అది రెండు చరణాలా లేదా నాలుగు చరణాలా అనే అంశంపై ప్రభుత్వం నిర్ణయిస్తుందని ధర్మాసనం పేర్కొంది. అయితే ఆర్టికల్ 25, 26 (మత స్వేచ్ఛ)ను ఉల్లంఘించలేరు లేదా మనస్సాక్ష?కి విరుద్ధంగా వ్యవహరించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోలేరని స్పష్టం చేసింది. జాతీయ గీతంలోని ఒకటి లేదా అన్ని చరణాలను ఆలపించాలా వద్దా అనేది వ్యక్తి తన మనస్సాక్షి ప్రకారం నిర్ణయించుకోవచ్చని, అందుకు నిరాకరించినందుకు అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోరాదని ధర్మాసనం తెలిపింది. మత స్వేచ్ఛ, రాజ్యాంగబద్ధమైన సహనం, మౌనంగా అభ్యంతరం తెలిపే హక్కును సమర్థిస్తూ 1986లో 'బిజోయ్ ఇమ్మాన్యుయేల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇప్పటికీ వర్తిస్తుందని జస్టిస్ బాగ్చి పేర్కొన్నారు. చరిత్రను శ్రద్ధగా చదివిన ఎవరికైనా జాతీయ గీతం గురించి తెలిసి ఉంటుందని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుండే 'వందేమాతరం' జాతీయ గీతంగా ఉందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే నిర్ధారణకు రావడానికి ఆచార వ్యవహారాలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చని జస్టిస్ బాగ్చీ పేర్కొన్నారు. జనవరిలో హోంశాఖ జారీ చేసిన పరిపాలనా ఆదేశాలు, జూలైలో తదుపరి సర్క్యులర్‌తో కలిపి, జాతీయ గౌరవానికి అవమానాలను నివారించే (సవరణ) చట్టం, 2026ను సవాలు చేస్తూ ప్రముఖ కర్ణాటక గాయకుడు, రచయిత టి.ఎం. కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం నుండి కోర్టు స్పందన కోరింది.

# ఒప్పందాన్ని తిరస్కరిస్తే .. ఇరాన్‌ను నాశనం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత ఇరాన్‌తో ఒప్పందం కుదురుతుందని అంచనా వేస్తూనే, ఒకవేళ ఒప్పందాన్ని తిరస్కరిస్తే ఇరాన్‌ను నాశనం చేస్తామని బెదిరించారు. మంగళవారం ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ట్రంప్ ప్రసంగిస్తూ ఇరాన్‌కు రెండు ప్రత్యామ్నాయాలను సూచించారు. ఒకటి.. దేశాన్ని పునర్నిర్మించుకోవడానికి వీలు కల్పించే ఒప్పందం చేసుకోవడమా లేక అమెరికా సైనిక చర్యను కొనసాగించడమా తేల్చుకోవాలని హెచ్చరించారు. "నేను ఇస్లామిక్ రిపబ్లిక్‌ను త్వరగా నాశనం చేయాలా? లేక వారి మనుగడకు అవకాశం లేకుండా భవిష్యత్తు వైభవం లేదా తరాలపై ఆశ లేకుండా నరకానికి పంపాలా?" అని ట్రంప్ అన్నారు. అమెరికా సైనిక చర్యను ట్రంప్ సమర్థించడంతో ఇరాన్ ప్రతినిధులు వాకౌట్ చేశారు. దీంతో హాలులో కేవలం ఒక ప్రతినిధి మాత్రమే మిగిలినట్టు సమాచారం. అదే విధంగా "వారు ఒకప్పుడు మధ్యప్రాచ్యంలో పెత్తనం చెలాయించేవారు, కానీ ఇప్పుడు అలా లేరు" అని ఇరాన్‌ను ప్రపంచంలోనే ఉగ్రవాదా నికి ప్రధాన స్పాన్సర్‌గా ట్రంప్ అభివర్ణించారు. టెహ్రాన్‌తో ఒప్పందం కోసం వాషింగ్టన్ పదేపదే ప్రయత్నించిందని, కానీ ఇరాన్ ఆ ప్రయత్నాలను తిరస్కరించిందని చెప్పారు. టెహ్రాన్ తన క్షిపణి , డ్రోన్ సామర్థ్యాలను విస్తరిస్తోందని, అవి ఐరో పాకు ముప్పు కలిగించగలవని కూడా ట్రంప్ ఆరోపించారు.

**ఒత్తిడిని కొనసాగించాలని ట్రంప్ పిలుపు** టెహ్రాన్‌పై ఒత్తిడిని కొనసాగించాలని ట్రంప్ ఆయా దేశాలను కోరారు . వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులను ఖండించినందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి ధన్యవాదాలు తెలిపారు. "ఇప్పుడు మనం ఒత్తిడిని కొనసాగించడంలో అంతే ఐక్యంగా ఉండాలి" అని ఆయన అన్నారు. హార్ముజ్ జలసంధి గుండా యూఎస్ నౌకాదళం 1 బిలియన్ బ్యారెళ్లకు పైగా చమురును రవాణా చేసిందని అన్నారు.

# అక్రమాస్తుల కేసులో నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

పేట్ బషీరాబాద్ ప్రాంతాల్లో ఆయనకు ఫ్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. అలాగే యాదాద్రి, నందిగామ, శామీర్‌పేట్‌లో నాలుగు ఓపెన్ ప్లాట్లతో పాటు విశాఖపట్నంలో 800 చదరపు గజాల ఓపెన్ ప్లాట్ గుర్తించామని చెప్పారు. అలాగే బ్యాంకు ఖాతాల్లో రూ. 41లక్షలు, పోస్టాఫీసులో రూ. 12 లక్షలు డిపాజిట్ల రూపంలో ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఇక ప్రైవేట్ ఆర్థిక సంస్థల్లో రూ. 35 లక్షలు, మ్యూచువల్ ఫండ్స్‌లో రూ. 29.55 లక్షలు పెట్టుబడులు పెట్టినట్లు కనుగొన్నామని ఏసీబీ అధికారులు వివరించారు. దీంతో పాటు 517.8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారమని ఏసీబీ అధికారులు తెలిపారు. జాగ్వార్, ఆడీ, టాటా నెక్సాన్ సహా 3 కార్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్, వెస్పా, యాక్టివా, యమహా వంటి నాలుగు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు గుర్తించారమని అన్నారు. సుమారు రూ. 5 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు ఉన్నాయని కూడా చెప్పారు. ఈ సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాల ప్రకారం లక్ష్మీభాస్కర్ మొత్తం ఆస్తుల విలువ రూ. 6.13 కోట్లు ఉంటుందని లెక్కించామని పేర్కొన్నారు. వివాదంలో ఉన్న ఓ ఫ్లాట్ కొనుగోలుకు రూ. 1.30 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు తమ సోదాల్లో గుర్తించామని ఏసీబీ అధికారులు వెల్లడించారు. అలాగే తన సన్నిహితులకు రూ. 1.33 కోట్లు అప్పుగా లక్ష్మీభాస్కర్ ఇచ్చినట్లు గుర్తించామన్నారు. ఆయన అదనపు ఆస్తులపై వెరిఫికేషన్ కొనసాగుతోందని ఏసీబీ అధికారులు వివరించారు.

# దసరాకు కొత్త పింఛన్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** చేయూత పథకం కింద కొత్త పింఛన్లను దసరాలోపు లబ్ధిదారులకు అందజేసేందుకు సర్కార్ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మంగళవారం సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్‌ను ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి దసరాలోపు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా చేయూత పథకంలోని అన్ని కేటగిరీలకు కాకుండా ఈ సారీ వితంతు, వికలాంగులు, గీత, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, డయాలసిస్, ఫైలేరియా బాధితులు అనే ఏడు రకాల వారికి మాత్రమే పింఛన్లను అందించనున్నారు.

# భారీ వర్షాలు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హైడ్రా, పోలీస్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోడ్లు, ప్రధాన జంక్షన్లలో నీరు నిలవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

# రేడియంట్ హైస్కూల్‌కు అనుమతులు ఉన్నాయా?

- ●భవన నిర్మాణానికి అనుమతి లేకుంటే పాఠశాలకు అనుమతి ఎలా?
- ●నిర్మాణ దశలోనే విద్యాశాఖ అనుమతులు ఇచ్చిందా?
- ●ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్):** సూరారం శ్రీకృష్ణ నగర్‌లోని రేడియంట్ హైస్కూల్ భవన నిర్మాణం, పాఠశాల నిర్వహణకు సంబంధించిన అనుమతులపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భవన నిర్మాణానికి అవసరమైన అనుమతులు, పాఠశాల నిర్వహణకు విద్యాశాఖ నుంచి పొందిన అనుమతులు ఉన్నాయా? అనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.భవన నిర్మాణ సమయంలోనే పాఠశాలకు అనుమతి ఎలా లభించింది? నిర్మాణంలో భవనానికి అవసరమైన సెట్‌బ్యాక్‌లు, విద్యార్థుల భద్రత, ఆటస్థలం వంటి నిబంధనలు పాటించారా? అనే సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.పాఠశాల భవనానికి సంబంధించి నిర్మాణ అనుమతులు, విద్యాశాఖ గుర్తింపు, భద్రతా ప్రమాణాలు, సంబంధిత ధ్రువపత్రాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగి ఉంటే సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఏదైనా ప్రమాదం చోటుచేసుకుంటే విద్యార్థుల భద్రతకు బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. భవన నిర్మాణం, పాఠశాల అనుమతులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# యూ-టర్న్ మూసివేతతో ట్రాఫిక్ సమస్యలకు చెక్

**ఎల్లమ్మబండ--తులసివనం రోడ్డులో బాలాజీ వైన్స్ వద్ద జంక్షన్ మూసివేత**



**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)** ఎల్లమ్మబండ--తులసివనం రోడ్డులోని బాలాజీ వైన్స్ సమీపంలో తరచూ ఏర్పడుతున్న ట్రాఫిక్ రద్దీకి చెక్ పెట్టేందుకు బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు కీలక చర్య చేపట్టారు. జంక్షన్ వద్ద ఉన్న యూ-టర్న్‌ను సిమెంట్ బ్లాకులతో మూసివేశారు.యూ-టర్న్ కారణంగా తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతుండటంతో వాహనాల సాఫీ రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ చర్య చేపట్టినట్లు బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ రావు తెలిపారు.యూ-టర్న్ మూసివేసిన అనంతరం ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు పోలీసుల చర్యను అభినందించారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నందుకు వాహనదారులు సీఐ శ్రీనివాస్ రావుకు ధన్యవాదాలు తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు అవసరమైన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

# మల్కాజిగిరిలో 23 గ్రాముల ఎండీఎంఏ పట్టివేత

- ●ఇద్దరు నిందితుల అరెస్ట్.. రూ.2.76 లక్షల విలువైన డ్రగ్స్, నగదు స్వాధీనం




**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)** మల్కాజిగిరి రైల్వే స్టేషన్ సమీపంలో ఎండీఎంఏ డ్రగ్ విక్రయానికి యత్నిస్తున్న ఇద్దరిని ఎస్ఓటీ మల్కాజిగిరి జోన్, మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 23 గ్రాముల ఎండీఎంఏ, రెండు మొబైల్ ఫోన్లు, రూ.5,600 నగదు, హ్యాండ్‌బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తి విలువ రూ.2.76 లక్షలుగా పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిలో సికింద్రాబాద్ గ్యాస్‌మండికి చెందిన మహావీర్ సింగ్ (28), బోయిన్‌పల్లికి చెందిన లక్ష్మణ్ సింగ్ రాజ్‌పురోహిత్ (45) ఉన్నారు. వీరిలో మహావీర్ సింగ్ రాపిడో డ్రైవర్‌గా, లక్ష్మణ్ సింగ్ క్యాటరింగ్ పనులు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. మహావీర్ సింగ్ సులభంగా డబ్బు సంపాదించేందుకు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌కు చెందిన కుల్దీప్ నుంచి ఎండీఎంఏ తీసుకువచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. లక్ష్మణ్ సింగ్ డ్రగ్ వినియోగదారుడిగా పోలీసులు పేర్కొన్నారు.సమాచారం మేరకు సెప్టెంబర్ 21 మధ్యాహ్నం మల్కాజిగిరి రైల్వే స్టేషన్ సమీపంలోని వేప చెట్టు వద్ద ఇద్దరిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా హ్యాండ్‌బ్యాగ్‌లో పాలిథిన్ కవర్లలో దాచిన 23 గ్రాముల ఎండీఎంఏ లభించింది.డ్రగ్ సరఫరాకు సంబంధించి కుల్దీప్, మరో వినియోగదారు కైలాష్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. కేసు నంబర్ 707/2026 కింద ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 8(సి) రెడ్‌విత్ 22(సి), 29 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ కేసులో ఎస్ఓటీ మల్కాజిగిరి జోన్, మల్కాజిగిరి పోలీసుల సమన్వయంతో చర్యలు చేపట్టారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాలపై నిఘా కొనసాగిస్తూ, సమాచారం ఉంటే పోలీసులకు అందించాలని అధికారులు ప్రజలను కోరారు.

# అనాథగా మారిన గర్భిణీ కుటుంబానికి కొండంత అండ

- నెలసరి సరుకులు, రూ.2,000 నగదు అందజేసిన దాతలు
- 'శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్' ఆధ్వర్యంలో మానవతా సాయం



**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)** భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఓ నిరుపేద గర్భిణీ కుటుంబానికి 'శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్' ట్రస్ట్ అండగా నిలిచింది. మేకల శ్రీధర్ యాదవ్ సహకారంతో రామగుండం విలేజ్‌కు చెందిన బింగి తిరుమల కుటుంబానికి తక్షణ ఆర్థిక, నిత్యావసర సాయాన్ని అందజేశారు. బాధితుల వివరాల ప్రకారం.. తిరుమల భర్త గత నెలలో అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందాడు. ప్రస్తుతం ఆమె గర్భిణీ కాగా, ఇంట్లో మూడేళ్ల చిన్నారి, వృద్ధురాలైన అత్తమ్మ ఉన్నారు. ఇంటికి జీవనాధారమైన భర్త చనిపోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ఈ విషయం తెలుసుకున్న మేకల శ్రీధర్ యాదవ్ వెంటనే స్పందించి, ఆ కుటుంబానికి తక్షణ ఊరటగా నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం మరియు రూ.2,000 నగదును అందజేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ.. అభాగ్య స్థితిలో ఉన్న ఈ కుటుంబానికి తమవంతు సహాయం అందించామని, భవిష్యత్తులోనూ వారికి అన్ని వేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. సమాజంలో ఉన్న పేదలకు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్, సభ్యులు పైడ సాయి కుమార్, జూల విజయ్, తాడిశెట్టి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్స.. ట్రాఫిక్ సిబ్బందికి అభినందన

- అత్యవసర సమయాల్లో సమయస్ఫూర్తితో స్పందించిన ఇద్దరు కానిస్టేబుళ్లు








**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)** రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, విధి నిర్వహణలో గాయపడిన పోలీసు సిబ్బందికి సకాలంలో ప్రథమ చికిత్స అందించి మానవత్వాన్ని చాటిన ఇద్దరు ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు అభినందించి సన్మానించారు.తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ట్రాఫిక్ పీఎస్ తిరుమలగిరికి చెందిన పీసీ 143 ఎస్. విజయ్ కుమార్, ట్రాఫిక్ పీఎస్ బేగంపేటకు చెందిన పీసీ 9599 జి. కిరణ్ కుమార్‌లను సన్మానించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించడం, సమయస్ఫూర్తితో వ్యవహరించడం, క్షతగాత్రులకు అవసరమైన సహాయం అందించడాన్ని ఏసీపీ ప్రశంసించారు.ఇటీవల అల్వాల్ బస్టాప్ ఎదురుగా అల్వాల్--లోతుకుంట రోడ్డుపై ద్విచక్రవాహనం, నాలుగు చక్రాల వాహనం ఢీకొన్నాయి. ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న నాలుగు చక్రాల వాహనం అక్కడి నుంచి వెళ్లిపోగా, ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరూ గాయపడ్డారు. అక్కడ విధుల్లో ఉన్న పీసీ 143 ఎస్. విజయ్ కుమార్ వెంటనే క్షతగాత్రుల వద్దకు చేరుకుని ప్రథమ చికిత్స అందించారు. ఏసీపీ అందించిన ప్రథమ చికిత్స పెట్టెను ఉపయోగించి గాయపడిన వారికి అవసరమైన సహాయం చేశారు.మరో ఘటనలో బేగంపేట ట్రాఫిక్ పీఎస్ పరిధిలోని రసూల్‌పురా జంక్షన్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం బారికేడ్లు ఏర్పాటు చేస్తున్న హోంగార్డు కె. వీర శేఖర్ ఎడమ కాలికి రక్తస్రావ గాయం అయ్యింది. మంత్రి రోడ్ వైపు వెళ్లే కుడివైపు మలుపు వాహనాలను నియంత్రించేందుకు బారికేడ్లు మూసివేస్తున్న సమయంలో సమీపంలో ఆగిన ఓ కారు బారికేడ్‌ను స్వల్పంగా ఢీకొని వెళ్లిపోయింది. ఈ ఘటనలో గాయపడిన హోంగార్డుకు పీసీ 9599 జి. కిరణ్ కుమార్ వెంటనే ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

**అత్యవసర వేళల్లో ప్రథమ చికిత్సకు ఉపయోగకరం**

ట్రాఫిక్ సిబ్బంది విధులు నిర్వహించే ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ అందించిన ప్రథమ చికిత్స పెట్టెలు ఉపయోగపడుతున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రికి తరలించేలోపు కీలక సమయంలో ప్రాథమిక వైద్య సహాయం అందించేందుకు ఇవి దోహదపడుతున్నాయి.ఈ సందర్భంగా ఏసీపీ జి. శంకర్ రాజు మాట్లాడుతూ.. ప్రమాద బాధితులకు, గాయపడిన పోలీసు సిబ్బందికి సకాలంలో సహాయం అందించడం అభినందనీయమన్నారు. ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తత, తక్షణ స్పందన ప్రజలకు ఉపయోగపడటమే కాకుండా ట్రాఫిక్ పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పీఎస్ తిరుమలగిరి ఇన్‌స్పెక్టర్ వి. సర్దార్ నాయక్, ఎస్ఐ ఎన్.ఎస్.కె. రాజు పాల్గొన్నారు. అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు తక్షణ సహాయం అందించేలా క్షేత్రస్థాయి సిబ్బందిని మరింత అప్రమత్తం చేస్తామని అధికారులు తెలిపారు.

# ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడిగా సుధాకర్‌కు ఘన సన్మానం

**ఖాజాగూడలో మహిళా నాయకుల అభినందనలు**



**శేరిలింగంపల్లి: ప్రతినిధి శ్రవణ్ కుమార్ సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)** ఎంఆర్పీఎస్ శేరిలింగంపల్లి మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మీయాపురం సుధాకర్‌ను సోమవారం ఖాజాగూడ గ్రామ మహిళలు ఘనంగా సన్మానించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంఆర్పీఎస్ మహిళా నాయకులు ఆయన నివాసానికి చేరుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తనను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తూ, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మహిళా నాయకులు పారిజాత, సునీత పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు గడువు సెప్టెంబర్ 30 వరకు.

### --- వ్యవసాయ విస్తరణ అధికారి మహిపవన్ వెల్లడి



**(వెంకటాపూర్ )ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)** నల్లగుంట క్లస్టర్ పరిధిలోని రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను సెప్టెంబర్ 30 వరకు తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్. మహిపవన్ తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోని పక్షంలో ఎరువుల బుకింగ్, సాయిల్ హెల్త్ కార్డులు, పి.ఎం. కిసాన్, రైతు భరోసా, పంట అమ్మకాలు తదితర వ్యవసాయ శాఖ పథకాల లబ్ధి పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు.రైతులు తమ ఆధార్ కార్డుకు అనుసంధానమైన మొబైల్ నంబర్, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డుతో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని గానీ, సమీపంలోని మీసేవ, సీఎస్సీ కేంద్రాలను గానీ సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ భద్రతా చర్యలు

### -మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల పరిధిలో గణేష్ నిమజ్జన మహోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టినట్లు మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గణేష్ ఉత్సవ కమిటీలు వీలైనంత త్వరగా పూజా కార్యక్రమాలను ముగించి, వెలుతురు ఉన్న సమయంలోనే విగ్రహాలను జాగ్రత్తగా నిమజ్జన ప్రదేశాలకు తరలించాలని సూచించారు. శోభాయాత్రలో చిన్నారులు, మహిళలు పాల్గొన్నప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ట్రాక్టర్లు, ఇతర వాహనాలపై ప్రయాణించే చిన్నారులు ప్రమాదాలకు గురికాకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలను ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని, పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా డీజేలు వినియోగించడం, బాణాసంచా కాల్చడం నిషేధం అని తెలిపారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ముగించుకుని నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమం మతసామరస్యానికి ప్రతీకగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్ఐ ముప్పు సురేష్ విజ్ఞప్తి చేశారు.

# కేసులను సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా పోలీస్ కార్యాలయం మెదక్ జిల్లా..
### హవేలీఘనపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన..
### ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్.




**మెదక్ సెప్టెంబర్ 22 (** కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశించారు. మంగళవారం హవేలీఘనపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, రికార్డులను పరిశీలించారు. కేసుల దర్యాప్తులో అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ అప్లికేషన్లలో డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేసి అప్‌డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు.గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. నిమజ్జన మార్గాలు, ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట డియస్పి ప్రసన్న కుమార్, సీఐలు సందీప్ రెడ్డి,కృష్ణ మూర్తి, ఎసై సత్యనారాయణ సిబ్బంది ఉన్నారు.

# జూరాల నీటిని పంటలకు విడుదల చేయాలి

- **తాగునీటి అవసరం ఏర్పడితే కర్ణాటక నుంచి నీరు తెచ్చుకోవాలి**
- **రైతుల పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని సీపీఐ ఆరోపణ**




**వనపర్తి, సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)**
జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీటిని వెంటనే పంటల సాగుకు విడుదల చేయాలని సీపీఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. తాగునీటి అవసరం ఏర్పడినప్పుడు కర్ణాటకలోని ప్రాజెక్టుల నుంచి నీటిని తీసుకురావచ్చని సూచించారు.మంగళవారం వనపర్తిలోని సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. జూరాల ప్రాజెక్టు నుంచి కాలువలకు నీటిని విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతోనే రైతులు నమ్మకంతో పంటలు సాగు చేశారని తెలిపారు. పంటల కోసం కోట్ల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారని పేర్కొన్నారు. అయితే తొమ్మిది రోజులుగా జూరాల కాలువలకు నీటి విడుదల నిలిచిపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.భవిష్యత్తులో తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం నీటిని విడుదల చేయడం లేదని ప్రభుత్వం చెబుతోందని రమేష్ విమర్శించారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు జూరాల వద్ద ఆందోళనలకు దిగగా, వివిధ రాజకీయ పార్టీలు వారికి మద్దతుగా నిలిచాయని తెలిపారు. ఆందోళనలకు మద్దతు తెలిపిన రాజకీయ నాయకులను గృహ నిర్బంధం చేయడం, ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని అన్నారు.రైతుల ఆందోళనలు తీవ్రం కావడంతో కర్ణాటక ప్రాజెక్టుల నుంచి రోజుకు 5 వేల క్యూసెక్కుల చొప్పున 15 రోజుల పాటు నీటిని విడుదల చేసేలా ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం ముందుచూపు లేని నిర్ణయమని రమేష్ విమర్శించారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో సుమారు 9 టీఎంసీల నీరు ఉందని, అందులో 1.8 టీఎంసీలను తాగునీటి అవసరాల కోసం నిల్వ ఉంచి, మిగిలిన నీటిని పంటలకు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.తాగునీటికి కొరత ఏర్పడే పరిస్థితి వస్తే అప్పట్లో కర్ణాటక ప్రభుత్వాన్ని సంప్రదించి నీటిని తెచ్చుకోవచ్చని అన్నారు. రైతుల పంటలను కాపాడేందుకు బుధవారం నుంచే జూరాల కాలువలకు నీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన చేపడతామని రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మతో పాటు చిన్న కురుమన్న, శేఖర్, లక్ష్మీనారాయణ, జయమ్మ, వెంకటమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

# పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.








**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(పీపుల్స్ న్యూస్)**
పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో జిల్లా లో నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు, నిర్వహణపై పర్యాటక, విద్యా, పురావస్తు, అటవీ, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చారిత్రక ఆలయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. యువ టూరిజం క్లబ్ లో నమోదయి ఉన్న విద్యార్థులకు పర్యాటక, వారసత్వ సంపద పై మండల, జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ, డిఐఈఓలకు సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో ఈ నెల 25 వ తేదీన వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం గొల్లల గుడి వద్ద హెరిటేజ్ వాక్ ను పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని పేర్కొన్నారు. హెరిటేజ్ వాక్ లో యువ టూరిజం క్లబ్ విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. రామప్ప ఆలయ ప్రాంగణంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు పర్యాటకశాఖ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. 26వ తేదీన ఉదయం 8 గంటలకు తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు జిల్లాలోని చారిత్రక ప్రదేశాలను సందర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఇంచార్జీ జిల్లా పర్యాటక శాఖ నోడల్ అధికారి ధర్మ నాయక్ డీఈవో సిద్దార్థ అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పేటలో ఎయిడ్స్ పై కళారంజని కళాబృందంపై అవగాహన సదస్సు



**(లక్ష్మీదేవి పేట) ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కలెక్టర్ డిఎం అండ్ హెచ్ ఓ, దిశ సహాయ సహకారము తోటి కళా రంజని సందీప్ కళాబృందం ద్వారా లక్ష్మీదేవిపేట గ్రామంలో వారాంతపు సంతలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై కళా ప్రదర్శనలు నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి వ్యాధి నాలుగు కారణాల ద్వారా వస్తుంది
1, రక్షణ లేని సెక్స్
2, కలుశుతామైన రక్తమార్పిడి
3, కలుషితమైన సూదులు చిరంజీవిలు
4, తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే గర్భంధాలిస్తే పుట్టపోయే బిడ్డకు వస్తుంది హెచ్ఐవి అంటువ్యాధి కాదు ఈ నాలుగు కారణాల వల్ల మాత్రమే వస్తుంది సుఖ వ్యాధులు ఉన్నోళ్లకు హెచ్ఐవి వ్యాధి వచ్చే అవకాశం పది రెట్లు ఎక్కువ సుఖ వ్యాధులు ఉన్నోళ్లు డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి యువకులు దీని పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే ఆమె గర్భం దాలుస్తే పుట్టబోయే బిడ్డను కాపాడడానికి మందులు ఉన్నాయి కావున పుట్టబోయే బిడ్డను కాపాడవచ్చు కనుక గర్భం దాల్చిన ప్రతి తల్లి హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలి
హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను హింసించకుండా ప్రేమ ఆప్యాయతలు చూపిస్తే వారు ఎక్కువ కాలం జీవించడానికి అవకాశముంది కళాకారులు,పాటల ద్వారా, పల్లె సుద్దుల ద్వారా నాటకాల ద్వారా తెలియజేశారు, ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ 1097 క్యూర్ కోడ్ గూర్చి అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమంలో దిశ డిపిఎం, జ్యోతి వై ఆర్ జీ కేర్ డిఆర్పి ముస్తక్ సూపర్వైజర్ సరిత లింక్ వర్కర్ స్వప్న సుమలత సిబ్బంది పాల్గొన్నారు కార్యక్రమంలో పాంప్లెన్స్, పోస్టర్స్ రక్త పరీక్షలు నిర్వహించారు కళాకారులు. పోలేపాక సందీప్, ,కృష్ణం రాజు , కరుణాకర్ లక్ష్మణ్ రజిని, పాల్గొన్నారు

# సంజీవయ్య కాలనీలో గణనాథుడిని దర్శించుకున్న బండి రమేష్

### -- ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించాను: బండి రమేష్



**బాలానగర్ సెప్టెంబర్ 23 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి 5వ దశతో పాటు బాలానగర్ డివిజన్ పరిధిలోని సంజీవయ్య కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ మంగళవారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడికి పూజలు చేసి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు. అనంతరం మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బండి రమేష్ పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఆయనకు స్వాగతం పలికారు.బండి రమేష్ మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో ఆనందం, శాంతి వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవినీతి, అన్యాయానికి పాలనలో చోటుండకూడదు

**-- ప్రజలకు పారదర్శక సేవలు అందించాలి..**
**తహాశీల్దార్లపై నిఘా పెట్టాలి**
**-- సీనియర్ జర్నలిస్టు పొన్నాల గౌరీశంకర్**



**బాలానగర్ సెప్టెంబర్ 23 ( పీపుల్స్ న్యూస్)** ప్రజాసేవలో అవినీతి, అక్రమాలు, అన్యాయాలకు తావులేకుండా పాలనలో సమూల మార్పులు తీసుకురావాలని ఆధ్యాత్మికవేత్త, పర్యావరణ పరిరక్షణ వేత్త, సీనియర్ జర్నలిస్టు పొన్నాల గౌరీశంకర్ కోరారు. అధికారంలో ఉన్నవారు అహంకారానికి దూరంగా ఉండి ప్రజలకు న్యాయం, పారదర్శకత, బాధ్యతతో సేవలందించాలని సూచించారు. “ఏ విద్యలోనైనా, ఏ పదవిలోనైనా అహంకారం పనికిరాదు. గర్వమే పతనానికి నాంది” అని ఆయన పేర్కొన్నారు. అధికారాన్ని ప్రజాసేవకు ఉపయోగించాల్సిన వారు అక్రమాలు, అవినీతి, అన్యాయాలకు పాల్పడితే కర్మఫలం తప్పదని హెచ్చరించారు. లంచం లేకుండా పనులు జరగడం లేదన్న ఆరోపణలు కొంత మంది అధికారులు లంచం ఇవ్వకపోతే ప్రజల పనులను పట్టించుకోకపోవడం, దరఖాస్తులను కారణం లేకుండా తిరస్కరించడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి ఆరోపణలు వస్తున్నాయని గౌరీశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. “లంచం ఇస్తేనే పని చేస్తాను.. లేకపోతే నిర్లక్ష్యం చేస్తాను” అనే ధోరణి పాలనా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితితో పాటు, సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కోర్టులను ఆశ్రయించాల్సి రావడం వల్ల వారికి సమయం, డబ్బు, మానసిక ఒత్తిడి పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామనే అహంభావంతో ప్రజల హక్కులను కాలరాయడం సరికాదన్నారు.

**-- వారసత్వ భూముల హక్కులకు రక్షణ కల్పించాలి...........**

వారసత్వ భూముల హక్కులను అవినీతి, అక్రమాలతో దెబ్బతీస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా తహశీల్దార్ కార్యాలయాలపై నిరంతర నిఘా ఉంచి, భూ వ్యవహారాల్లో అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై విచారణ జరిపించాలని కోరారు. అలాగే భూకబ్జాలపై సమగ్రంగా దర్యాప్తు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.
రేషన్ కార్డు, సంక్షేమ పథకాల విషయంలో అవినీతికి అడ్డుకట్ట వేయాలి, అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అందించడంలో లంచాలు, అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని గౌరీశంకర్ కోరారు. ప్రజల హక్కుగా లభించాల్సిన ప్రభుత్వ సేవలకు లంచం చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా చూడటం ప్రజా ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అన్యాయమే చట్టంగా మారుతున్న పరిస్థితులు ఏర్పడకుండా ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు న్యాయం జరగని సందర్భాల్లో వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని సూచించారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

**చదువుల బాట పట్టిద్దాం: బోరిగాంలో విద్యార్థుల ర్యాలీ**




**ముధోల్(తానూర్),సెప్టెంబర్ 22:** తానూర్ మండలంలోని బోరిగాం గ్రామంలో మంగళవారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ఒక ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు,మరియు అంగన్‌వాడీ సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.”బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం, బాలల అందరికీ విద్యను అందిద్దాం” అంటూ విద్యార్థులు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ గ్రామ వీధుల్లో ర్యాలీ సాగించారు. ప్రతి బాల బాలికా ఖచ్చితంగా చదువుకోవాలని,వారిచేత ఎలాంటి పనులు చేయించుకోవద్దని ఈ సందర్భంగా గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

# ఫతేనగర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

- **జవహర్ నగర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3--4 వేల మందికి అన్నప్రసాద వితరణ**
- **గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సీనియర్ పాత్రికేయుడు ఆర్.కే. రాజు పటేల్**



**బాలానగర్ సెప్టెంబర్ 23 ( పీపుల్స్ న్యూస్)**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్డులోని జవహర్‌లాల్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సుమారు 3 వేల నుంచి 4 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప భజన సంకీర్తన ప్రియుడు, సీనియర్ పాత్రికేయుడు ఆర్.కే. రాజు పటేల్ కార్యక్రమంలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆర్.కే. రాజు పటేల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

**-- 35 ఏళ్లుగా సంప్రదాయంగా అన్నసంతర్పణ......**

జవహర్‌లాల్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా ప్రజలందరికీ అన్నప్రసాదాన్ని అందిస్తూ గణనాథుడి ఆశీస్సులు పొందడం తమ సంప్రదాయంగా కొనసాగుతోందన్నారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించడంతో కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య సందడిగా సాగింది. జవహర్‌లాల్ కాలనీ వాసులతో పాటు ఫతేనగర్, పరిసర ప్రాంతాల ప్రజలు కూడా అసోసియేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జవహర్‌లాల్ కాలనీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. మురళి ముదిరాజ్, ఉపాధ్యక్షుడు కే. లింగం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి యు. రవి, సీనియర్ సలహాదారు ఎం. వెంకటేష్, కార్యనిర్వాహక సభ్యులు కే. రాము ముదిరాజ్, కే. అంజి ముదిరాజ్, కే. శ్రీనివాస్ చారి, ఎం. దుర్గ ప్రసాద్, కే. శ్రీనివాస్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు ‘సమ్మక్క--సారలమ్మ’ పేరు పెట్టాలి

**ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్ మహారాజ్ డిమాండ్**




**ములుగు , సెప్టెంబర్ 22 :** వరంగల్ విమానాశ్రయానికి ఆదివాసీ ఆరాధ్య దేవతలు సమ్మక్క--సారలమ్మ పేరు పెట్టాలని ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్ మహారాజ్ డిమాండ్ చేశారు. విమానాశ్రయానికి పేరు సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరిన నేపథ్యంలో, తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేసిన ‘సమ్మక్క--సారలమ్మ ఎయిర్‌పోర్టు’ ప్రతిపాదనకు తాము పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఆదివాసీ--బహుజనుల ఆత్మగౌరవానికి సమ్మక్క--సారలమ్మ ప్రతీకలని కరుణాకర్ అన్నారు. మేడారం జాతరకు దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు ఉన్న నేపథ్యంలో వరంగల్ విమానాశ్రయానికి వారి పేరు పెట్టడం సముచితమని అభిప్రాయపడ్డారు. విమానాశ్రయానికి కాకతీయులు, రుద్రమదేవి పేర్లు పరిశీలించాలన్న ప్రతిపాదనలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. సమ్మక్క--సారలమ్మ పేరు పెట్టాలన్న బహుజనుల ఆకాంక్షను ప్రభుత్వం గౌరవించాలని కోరారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కరుణాకర్ మహారాజ్ డిమాండ్ చేశారు.

# తోపుకుంట నిమజ్జన ప్రాంతంలో ఏర్పాట్ల పరిశీలన



**ములుగు, సెప్టెంబర్ 22 ):** వినాయక విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో ములుగు సర్కిల్ నోడల్ ఆఫీసర్, చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్-××) కె. గౌతమ్‌రెడ్డి ములుగులో పర్యటించారు. తోపుకుంట నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించి విద్యుత్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. నిమజ్జనం సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతంలో విద్యుత్ ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కూరగాయల మార్కెట్ సమీపంలోని వినాయక మండపాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఈ (ఓపీ) బి. బిక్షపతి, డీఈ (టెక్నికల్), డీఈ (ఓపీ) ఇన్‌చార్జి కన్నరాజు, ఏడీఈ, ఏఈతో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన ప్రముఖ సినినటుడు తనికెళ్ళ భరణి











**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)** మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని మంగళవారం ప్రముఖ సిని నటుడు తనికెళ్ళ భరణి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి, స్వామి వారి శేషావస్త్రాలను బహుకరించారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రామప్పను సందర్శించడం రెండోసారి అని రామప్ప శిల్పకళ అద్భుతం అని, ఎన్ని సార్లు చూసిన తనివి తీరనది రామప్ప శిల్ప కళ అని అన్నారు. తాను రామప్ప శిల్పకళపై రాసిన ఆటగదరా శివ ఆటగదరా రామప్ప శిల్పాల అంగవైకల్యాలు పాటను గుర్తు చేసుకున్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు, శ్రీనివాస్, శ్రీకాంత్, బద్రు, అరుణ్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జగద్గిరిగుట్టలో మూడున్నర క్వింటాళ్లతో అన్నదానం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 :** జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్‌లో మంగళవారం 150వ బ్యాచ్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వ్యాపారుల సహకారంతో గత ఏడేళ్లుగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ ఏడాది ఉత్సవాల్లో భాగంగా మూడున్నర క్వింటాళ్ల ఆహార పదార్థాలతో అన్నదానం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై వినాయకుడిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా నేనే కొనసాగుతున్నా..

## జాఫర్ పల్లి సర్పంచ్ మహేష్ కుమార్

**పరిగి, సెప్టెంబర్ 23 (**
వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు, జరుగుతున్న ప్రచారాలపై రావులపల్లి సర్పంచ్ మంజుల మరియు జాఫర్ పల్లి సర్పంచ్, పరిగి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మహేష్ కుమార్ స్పష్టతనిచ్చారు. తమపై వస్తున్న తప్పుడు ప్రచారాలను, వదంతులను తీవ్రంగా ఖండించారు. ?ఈ సందర్భంగా రావులపల్లి సర్పంచ్ మంజుల మీడియాతో మాట్లాడుతూ.. తాను ఏ రాజకీయ వర్గానికి గానీ, ఏ వ్యక్తికి గానీ మద్దతు తెలపలేదని స్పష్టం చేశారు. కొంతమంది కావాలనే రాజకీయ లబ్ధి కోసం, తమపై తప్పుడు ప్రచారాలు సృష్టిస్తున్నారని తెలిపారు. తాము ఎల్లప్పుడూ గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం గురించే ఆలోచిస్తామని, ఇలాంటి నిరాధారమైన వార్తలను గ్రామ ప్రజలు, నాయకులు నమ్మవద్దని కోరారు. తమ గ్రామ అభివృద్ధికి తోడ్పడేవారందరినీ సమానంగా గౌరవిస్తామని, ఏ ఒక్కరి వైపు మొగ్గు చూపలేదని తేల్చిచెప్పారు.
- మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా నేనే - జాఫర్ పల్లి సర్పంచ్ మహేష్ఇదే విషయమై జాఫర్ పల్లి సర్పంచ్, పరిగి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మహేష్ కుమార్ మాట్లాడుతూ.. పరిగి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా తానే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. సర్పంచ్‌ల మధ్య ఎలాంటి విభేదాలు లేవని, అందరం ఐక్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌ల సోషల్ మీడియాలో, ఇతర మాధ్యమాలలో వస్తున్న పుకార్లను సర్పంచ్‌లందరూ తిప్పికొట్టాలని పిలుపుని చ్చారు. గ్రామాల అభివృద్ధిని అడ్డుకోవడానికి, అనవసరమైన రాజకీయ లబ్ధి పొందడానికి కొందరు చేస్తున్న ఈ కుట్రలను ప్రజలు గమనించాలని ఇరువురు సర్పంచ్‌లు విజ్ఞప్తి చేశారు.

## రూ. 1,05,000 లకు లడ్డును దక్కించుకున్న మామిడిపల్లి గోపాల్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 23 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గణనాథుని లడ్డును మాజీ ఎంపీపీ కరణం అరవింద్‌రావు చేతుల మీదుగా లక్షా ఐదు వేల రూపాయలకు మామిడిపల్లి గోపాల్ రెడ్డి కైవసం చేసుకోవడం జరిగింది.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన లడ్డు నిలకడైన భక్తికి, ఐక్యతకు ప్రతీక. ఈ లడ్డును దక్కించుకోవడం ద్వారా గ్రామ శ్రేయస్సు కోరుతూ భగవంతుని ఆశీస్సులు పొందడం చాలా సంతోషకరం. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో శాంతిభద్రతలను, ఐక్యతను పెంపొందిస్తాయని పరిగి మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మామిడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. స్వామివారి కృప వలనే తనకు ఈ లడ్డును దక్కించుకునే అదృష్టం లభించింది. ఈ లడ్డు వేలంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధికి, భక్తుల సంక్షేమానికి హనుమాన్ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను."

# నేడే వినాయకుని నిమజ్జనం

**-మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల బ్రిడ్జి వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్ఐ ముప్పు సురేష్**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)**
వినాయకుని నవరాత్రుల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ప్రజలందరూ భక్తి, శ్రద్దలతో వినాయకుని నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాగా బుధవారం వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఎస్ఐ ముప్పు సురేష్ మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన ఉన్న బ్రిడ్జి వద్ద నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు, ప్రజలకు



పలు సూచనలను చేశారు. వినాయకుని నిమజ్జనం సందర్భంగా డీజేల్ పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని, ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి గొడవలకు తావులేకుండా వినాయకుని నిమజ్జనం చేసుకోవాలన్నారు. నిమజ్జనం చేసే సందర్భంగా చిన్న పిల్లలు వాగులోకి దిగకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# గణనాథుడి సేవలో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**-- పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు..**
**అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్**

**బాలానగర్ సెప్టెంబర్ 23 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న సందర్భంగా బాలానగర్ డివిజన్ పరిధిలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, డి. సంజీవయ్య కాలనీ, రాజు కాలనీ, వినాయక్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన శ్రీ గణ నాథుడి విగ్రహాలను ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులు, స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. విఘ్నాలను తొలగించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. అనంతరం పలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక నవరాత్రి



ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, సమాజంలో ఐక్యత, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొంది స్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండపాల వద్ద భక్తులతో సందడి నెలకొనడంతో ప్రాంతాల్లో పండుగ వాతావరణం కనిపించింది.

# తప్పుడు ప్రచారంపై కేసు

**సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రచారం చేసిన వారిపై కేసులు: సీఐ ఓ.వెంకటేష్**




**ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా,సెప్టెంబర్ 22 :** ఎల్లారెడ్డిపేటలో రెండు రోజుల క్రితం రాత్రి షట్టర్‌పై రాయి విసిరారంటూ,రాళ్ల కుప్పలు ఉన్నాయని పేర్కొంటూ తప్పుడు వార్తలు రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ. వెంకటేష్ తెలిపారు.తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో పాటు షేర్ చేసి వివిధ వర్గాల మధ్య అపోహలు,ఉద్రిక్తతలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఘటనపై పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించినట్లు తెలిపారు.ఏదైనా సంఘటనకు సంబంధించిన సమాచారం తెలిసినప్పుడు అది నిజమా,కాదా అని నిర్ధారించుకోకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని మండల ప్రజలకు సూచించారు. అనుమానాస్పద ఘటనలు లేదా సమాచారం దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.సీసీ కెమెరాల నిర్వాహకులు ఫుటేజ్‌ను అనధికార వ్యక్తులకు ఇవ్వకూడదని,పోలీసులకు సమాచారం ఇవ్వకుండా సీసీ ఫుటేజ్‌ను సోషల్ మీడియాలో ప్రచురించరాదని సీఐ సూచించారు.ఎలాంటి ఉద్వేగాలకు లోనుకాకుండా సంయమనం పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని ఎల్లారెడ్డిపేట సీఐ ఓ. వెంకటేష్ కోరారు.

# ఎన్‌టీపీసీ కాంట్రాక్టు కార్మికుల కొత్త అగ్రిమెంట్‌పై చర్చలు

**- సానుకూలంగా స్పందించిన యాజమాన్యం**
**- అక్టోబర్ 10లోపు మరోసారి సమావేశం**



**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)**
రామగుండం ఎన్‌టీపీసీ ప్రాజెక్టులోని కాంట్రాక్టు కార్మికుల నూతన అగ్రిమెంట్‌కు సంబంధించి మంగళవారం సాయంత్రం యాజమాన్యం, కార్మిక సంఘాల ప్రతినిధుల మధ్య చర్చలు



జరిగాయి. సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో హెచ్‌ఆర్ యాజమాన్య ప్రతినిధులతో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మిక సంఘాలు సమర్పించిన డిమాండ్ నోటీసులోని ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో అంగీకరించిన ప్రమోషన్ పాలసీని వెంటనే అమలు చేయాలని, ఐటీఐ పూర్తి చేసిన కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలని, డిపెండెంట్ కార్మికులకు పూర్తిస్థాయి అలవెన్సులు వర్తింపజేయాలని కోరారు. వీటితో పాటు గేట్ పాస్‌కు లింక్ లేకుండా విధులు నిర్వహించే వెసులుబాటు, మెడికల్ టెస్టులు, 25 శాతం బోనస్, నైట్ షిఫ్ట్ అలవెన్స్ తదితర డిమాండ్లపై కార్మిక ప్రతినిధులు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు.కార్మిక సంఘాలు ప్రస్తావించిన అంశాలపై ఎన్‌టీపీసీ హెచ్‌ఆర్ యాజమాన్యం సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. చర్చించిన అంశాలపై అక్టోబర్ 10వ తేదీలోపు మరోసారి సమావేశమై మరింత క్షుణ్ణంగా చర్చిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు.ఈ సమావేశంలో ఎన్‌టీపీసీ హెచ్‌ఆర్ తరపున డీజీఎంలు ప్రవీణ్ కుమార్, రమ్య, సీనియర్ మేనేజర్ అభిషేక్ పాల్గొన్నారు. జేఏసీ నాయకులు నాంసాని శంకర్, చిలుక శంకర్, గిట్ల లక్ష్మారెడ్డి, ఆర్. రాజమల్లయ్య, దగ్గుల సత్యం, జయసింహ, ఏ. శ్రీనివాస్, పురుషోత్తం, బి. బుచ్చయ్య, యాకు టి. సత్యం, ఆర్. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాగణపతికి 108 ప్రసాదాలతో మహాభోగం



**బోడుప్పల్, సెప్టెంబర్, 22,**
ఎస్ బి ఆర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సత్యేందర్ ఆధ్వర్యంలో కాలనీ అసోసియేషన్ మహిళా నాయకురాలు సరిత సహకారంతో మహాగణపతికి 108 ప్రసాదాలతో మహాభోగం సమర్పించి, గణనాథుని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

**ఈ కార్యక్రమానికి హాజరైన కాలనీ మహిళలు:**
లావణ్య, శశి, జ్యోతి, జయ, చంద్రకళ, మానస, విద్య, సుజాత, లక్ష్మిభాయి, పోలీస్ పద్మ, లక్ష్మి, రమ, కవిత,శ్రీవాణి,సంధ్య, వసంత,పుష్పలత, ముకుంద, మమత, మౌనిక, జానమ్మ, లావణ్య, విద్య, ధనలక్ష్మి, లావణ్య, రమ్య, మౌనిక, జయశ్రీ, దామిని, సిరి, జ్యోతి, సుమ, విజయలక్ష్మి, పద్మ, ప్రశాంతి, తిలోత్తమ,సాహితి, బల, సుమతి, జయ, సవిత, అశ్విని, స్వరూప, రాధిక, సునీత, పద్మ, శోభ చంద్రకళ, కవిత, తిరుమల, వందన, విజిత, మంజుల, జ్యోతి, శ్రావణి, నవ్య, ప్రశాంతి, పుష్ప, కవిత, ఉమ, మాన్వి, కల్పన, పార్వతి, మౌనిక, శ్రీదేవి వీరందరి సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా విజయవంతంగా ముగిసింది. కాలనీ వాసులు వీరిపట్ల హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామంపై మమకారంతో... త్రివేణి సంగమంలో వినాయక నిమజ్జనం

**మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక సేవలు -- గ్రామాభివృద్ధి పట్ల ప్రత్యేక అభిమానం**
**అంబటి రమణాకర్ రాజు కుటుంబానికి లక్ష్మీదేవిపేట ప్రజల కృతజ్ఞతాభివందనాలు**

**(లక్ష్మీదేవిపేట) ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)**లక్ష్మీదేవిపేట గ్రామంతో నాలుగు దశాబ్దాలుగా అనుబంధాన్ని కొనసాగిస్తూ, గ్రామంపై ఉన్న అపారమైన మమకారంతో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తున్న అంబటి కుటుంబానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మీదేవిపేట గ్రామంలో సుమారు 40 సంవత్సరాల పాటు నివసించి, ఇదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ చేసిన కీర్తిశేషులు అంబటి జగన్నాథ రాజు (బట్టు సారు/రాజు సార్) గ్రామ ప్రజలతో ఎంతో ఆత్మీయమైన అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు.ఆయన ధర్మపత్ని శ్రీమతి వినోద, పెద్ద కుమారుడు లయన్ అంబటి రమణాకర్ రాజు, శ్రీమతి స్రవంతి, వారి కుమారులు శ్రీ సాయి వికాస్ రాజు, అక్షయ రాజు తదితర కుటుంబ సభ్యులు ప్రస్తుతం గ్రామంలో నివాసం లేకపోయినా, లక్ష్మీదేవిపేటతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని మాత్రం కొనసాగిస్తూ వస్తున్నారు.

ఈ క్రమంలో గత మూడు సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా అంబటి రమణాకర్ రాజు కుటుంబం ప్రత్యేకంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తోంది. ముఖ్యంగా లక్ష్మీదేవిపేట గ్రామ చరిత్రలో ఇప్పటివరకు వినాయక విగ్రహాన్ని కాళేశ్వరం త్రివేణి సంగమంలో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా లేకపోయినా, రమణాకర్ రాజు ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి




గత మూడు సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో త్రివేణి సంగమంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ప్రతి సంవత్సరం కాళేశ్వరం పుణ్యక్షేత్రంలోని పవిత్ర త్రివేణి సంగమానికి వినాయక విగ్రహాన్ని తీసుకెళ్లి నిమజ్జనం చేయడంతో పాటు, ఈ కార్యక్రమానికి వేలాది రూపాయలను సొంతంగా ఖర్చు చేస్తూ గ్రామంపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. గ్రామంతో ప్రత్యక్ష నివాస సంబంధం లేకపోయినా, నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ గ్రామ ప్రజలతో కలిసి పండుగలను నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అంబటి రమణాకర్ రాజు కుటుంబం కేవలం వినాయక చవితి ఉత్సవాలకే పరిమితం కాకుండా, గ్రామ సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, విద్యా రంగానికి సంబంధించిన కార్యక్రమాల్లోనూ తన వంతు సహకారం అందిస్తూ సేవా నిరతిని ప్రదర్శిస్తోందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. గ్రామంలోని పాఠశాలతో కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తూ, విద్యా రంగం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని వారు తెలిపారు.రేపు వినాయక పూజా కార్యక్రమానికి అంబటి కుటుంబ సభ్యులు గ్రామానికి




విచ్చేయనున్న నేపథ్యంలో, లక్ష్మీదేవిపేట గ్రామ ప్రజల తరఫున వారికి ఘన స్వాగతం, సుస్వాగతం పలుకుతున్నట్లు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంతో ఉన్న ఆత్మీయ బంధాన్ని కొనసాగిస్తూ, ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అంబటి రమణాకర్ రాజు కుటుంబ సభ్యులకు గ్రామస్తుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.గ్రామంలో నివసించకపోయినా మన ఊరు.. మన ప్రజలు అనే భావనతో లక్ష్మీదేవిపేట గ్రామంపై చూపుతున్న ప్రేమ, అభిమానం, సేవాభావం మరెందరికో ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ అంబటి కుటుంబం ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక, విద్యా సేవా కార్యక్రమాలను మరెన్నో చేపట్టి గ్రామానికి మరింత సేవ చేయాలని గ్రామ ప్రజలు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవ కమిటీ, లక్ష్మీదేవిపేట తరఫున అంబటి రమణాకర్ రాజు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతాభివందనాలు, హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు.

# సంపాదకీయం



## ముసుగులు మారాలి

నేరాల విషయంలో పోలీసులకు చిక్కినవారు నలుగురికి కనబడేందుకు ఇష్టపడక ముఖాలు దాచుకుంటూ వడి వడిగా వెళుతుంటారు. మీడియా కెమెరాలకు దొరకకుండా తలకు ఏదైనా అడ్డంగా పెట్టుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో చాలామంది చేతి రుమాళ్లు, మాస్కులను వాడుతుంటారు. సమాజంలో గుర్తింపు ఉన్నవారు నేర అనుమానితుడిగా పోలీసుల పక్కన నడవడానికి సిగ్గుపడుతుంటారు. పరువు పోతుందనే భావనతో తమ ముఖాలు కనబడనీయరు. తెలిసిపోతే కుటుంబ సభ్యులకు తలవంపుగా ఉంటుందని తమ గుర్తింపును కనుమరుగు చేస్తుంటారు. సభ్యసమాజంలో పెద్ద మనుషుల్లా చలామణి అయ్యేవారి అసలు రంగు బయట పడ్డాక ముఖం చెల్లక ఇలా దాచేస్తూ ఉంటారు.రేవ్ పార్టీల్లో దొరికిపోయినవారి పరిస్థితి మరీ ఘోరంగా ఉంటుంది. కెమెరా కంటికి చిక్కకుండా వారు పడే పాట్లు అన్ని ఇన్ని కావు. లండన్‌లో ఉంటూ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎందరినో మోసగించి కోట్లు కాజేసిన ఒకావిడను హైదరాబాద్ ఎయిర్ పోర్ట్‌లో పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. యూ ట్యూబ్ రీళ్లలో ఆమె రూపం అందరికి తెలిసినా నలుగురిలో ముఖం ఎత్తుకోలేక మాస్కును, చేతిరుమాలును అడ్డం పెట్టుకొని ఆమె జారుకున్నారు. ఈ రోజుల్లో చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు, క్షణాల్లో సమాచారం ప్రపంచానికి తెలిసిపోతోంది. పత్రికల్లో, టివిల్లో రాకముందే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఇది ఇలా ఉంటే, కొందరి ముఖాలకు పోలీసులే నల్లని ముసుగులు వేసి కోర్టుకు, మీడియా ముందుకు తెచ్చే సంఘటనలు చూస్తుంటాం. ఇది తప్పనిసరి అయిన చట్టపరమైన విషయం. అనుమానితుడిగా అరెస్టు అయినవారి గుర్తింపును బహిర్గతం చేయకుండా ఉంచడం పౌరుడిగా వారికి రాజ్యాంగపరంగా ఉన్న హక్కు. నేరం రుజువై కోర్టు శిక్ష విధించేదాకా ఆయన సాధారణ పౌరుడే. అందుకే ఆయన ముఖాన్ని ముసుగుతో కప్పుతున్నారు. టెస్ట్ ఐడెంటిఫికేషన్ పెరేడ్‌లో సాక్షులు గుర్తుపట్టేదాకా ఈ దాగుడుమూత అవసరం. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం ఈ పరేడ్ జరుగుతుంది. జాతీయ మానవ హక్కుల కమిషన్ సిఫారసుల మేరకు పరేడ్‌లో ఇతరులెవ్వరినీ అనుమతించరు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం దేశంలోని పౌరులకు గౌరవంగా బతికే వ్యక్తిగత హక్కు ఉంటుంది. అదే ఆర్టికల్ లోని సెక్షన్ 14 ప్రకారం విచారణ న్యాయబద్ధంగా జరగాలి. అందుకే ఒకే ఎత్తూ, చిత్తూ, రంగు రూపులో ఉన్న ఐదారుగురితో అనుమానితుడిని కలిపి నిలబెడతారు. వారిలో అసలు దొంగ ఎవరో సాక్షులు కనిపెట్టాలి. అవసరమైతే వీడియో ద్వారా జడ్జి సమక్షంలో నిందితుడి గుర్తింపు పరోక్షంగా చేపట్టవచ్చు. దీని వల్ల నిందితుడి వల్ల సాక్షులకు ఎలాంటి ప్రమాదం ఉండదు. ఈ పెరేడ్ తరవాత ముసుగు తొలగిపోవచ్చు.తీవ్రమైన నేరాలు పాల్పడినవారిగా అరెస్టు అయినవారికి కూడా ముసుగు అవసరమవుతుంది. మాదకద్రవ్యాల రవాణా, బ్యాంకు దోపిడీ, సామూహిక అత్యాచారం లాంటి భారీ నేరాలలో పట్టుబడినవారి వివరాలు గోప్యంగా ఉంచాలని ఇలా చేస్తారు. మిగతా ముఠాలకు వీరి వివరాలు తెలియకుండా, వారు జాగ్రత్త పడకుండా ఈ దాపరికం పనికొస్తుంది. చేతికి చిక్కిన తీవ్రవాదుల ముఖాలను కూడా బయట పెట్టరు. దొరికినవారెవరు, పోలీసుల వెంట ఉన్నది తమవారే అనే వివరాలు తెలిస్తే వారిపై దాడి జరిగే అవకాశం ఉంటుంది. జతీఅఎవడ జీబర్‌అఎవ రహస్యాలు బయటపెడతాడనే ఉద్దేశంతో దూరంగా నుంచైనా వారిని చంపేయవచ్చు. లైంగిక అత్యాచార నిందితులైనవారి ముఖాలు కప్పేయక తప్పదు. వారిని చూస్తే జనం ఆవేశంతో ఎంతకైనా తెగించవచ్చు. ఇలాంటి నిందితులను ముసుగుతో కోర్టులకు తీసుకెళ్ళడం సులభంగా ఉంటుంది. అవసరమైతే మరో ఇద్దరు ముగ్గురు ముసుగు డమ్మీలను వేర్వేరు వాహనాల్లో తీసికెళుతుంటారు. అసలు నిందితుడు ప్రజలకు, దాడి తలపెట్టినవారికి తెలియకుండా ఈ జాగ్రత్తలు తీసుకుంటారు.నిందితుల ముఖాలకు కప్పే నల్ల ముసుగు ఎలా ఉండాలి అనే విషయంలో చట్టపరంగా ఎలాంటి సూచనలు, నిబంధనలు లేవు. చాలా వరకు నల్లని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు ఇందుకోసం వాడడం చూస్తుంటాము. నిజానికి అవి తొడుక్కున్నవారిని చాలా ఇబ్బంది పెడతాయి. కళ్లు కనబడక తూలిపడుతుంటారు. కళ్లు కనబడాలని రెండు రంధ్రాలు చేసినా కవరు అటు ఇటు కదిలి చూపు ఆనని పరిస్థితే ఉంటుంది. నిందితుల ముఖాన్ని పూర్తిగా నల్ల గుడ్డతో కప్పేయడాన్ని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ అమానవీయ చర్యగా పేర్కొంది. ఎక్కువ కాలం ముసుగు ఉండడం వల్ల ఊపిరాడక చనిపోయిన సంఘటనలు ఉన్నాయని మార్షల్ ప్రాజెక్ట్ అనే అమెరికన్ సంస్థ బయట పెట్టింది. శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారికి ఈ ముసుగులు ప్రాణాంతకమే అని వైద్యులు కూడా అంటున్నారుకొన్ని దేశాల్లో కళ్ల దాకా వలలాంటి అల్లకం ఉన్న ముసుగులు వాడుతున్నారు. ఈ మధ్య మన దేశంలో కూడా వీటి విషయంలో మార్పులు చేపట్టారు. కోల్‌కతా పోలీసులు ప్రత్యేకంగా డిజైన్ చేసిన వివిధ సైజుల్లో తయారు చేయిస్తున్నారు. కళ్లు, నోరు బయటకు ఉండేలా చూస్తున్నారు. ఢిల్లీ, చండీగఢ్‌లలో కూడా సస్పెక్ట్ ఫ్రెండ్లీ మాస్కులు వాడుతున్నారు. అనుమానితులను నల్లని ప్లాస్టిక్ కవర్లతో ఇబ్బంది పెట్టకుండా ఈ ముసుగులు విషయంలో మానవీయ కోణంలో ఆలోచించి, వైద్యుల సలహా మేరకు ఒక నిర్దిష్టమైన విధానం చేపట్టవలసిన అవసరం ఉంది.

## ట్రంప్ చెలగాటం-ఇరకాటంలో భారత్!




రష్యా, ఇరాన్ నుంచి దిగుమతులు చేసుకొనే దేశాలనుంచి అమెరికాకు చేసే ఎగుమతులపై వందశాతం అపరాధ సుంకం విధించేందుకు అవసరమైన బిల్లుకు బుధవారం నాడు అమెరికా పార్లమెంటు ప్రజాప్రతినిధుల సభ-కాంగ్రెస్ 262-159 ఓట్ల తేడాతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు 58 మంది డెమోక్రాట్లు కూడా మద్దతివ్వటాన్ని బట్టి అధికార రిపబ్లికన్‌లు ప్రతిపక్ష డెమోక్రాట్లు ఒక్కటిగానే ఇతర దేశాల మీద ఆర్థిక యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు వేరే చెప్పనవసరం లేదు. ఆగస్టు నెలలో సెనెట్ ఇదే బిల్లును 86-11 ఓట్లతో ఆమోదించింది. ఇరాన్ అణు కార్యక్రమానికి వ్యతిరేకంగా మరిన్ని ఆంక్షలు, ఉక్రెయిన్‌పై రష్యా 2022 ఫిబ్రవరి నుంచి అమలు చేస్తున్న మిలి టరీ చర్యకు వ్యతి రేకం ఈ బిల్లు అని చెప్పి నప్పటికీ అమెరికా రాజ కీయ, ఆర్థిక ప్రయో జనాలకోసమే ఈ విపరీత చర్యకు పాల్ప డ్డారన్నది వాస్తవం! ఏడుగురు రిపబ్లికన్లు, 152 మంది డెమోక్రాట్లు బిల్లును వ్యతిరేకించ్చారు. ఇప్పటికే సెనెట్ కూడా ఆమోదించి నందున అధ్యక్షుడి ఆమోదంతో అది చట్టంగా మారి అమలుకు తెరలేపనుంది. ఈ ప్రక్రియ అంతా పూర్తయినప్పటికీ దాన్ని అమలు చేసే సత్తా అమెరికాకు ఉందా అన్నది పెద్ద ప్రశ్న. ఏ దేశం నుంచి కొనుగోలు చేయవచ్చో, కూడదో చెప్పటానికి అసలు అమెరికా పార్లమెం టుకు ఏం హక్కు ఉందిపశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభ నేపథ్యంలో ఇరాన్, రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేయ వచ్చంటూ ట్రంప్ మనదేశానికి “అనుమతి” ఇచ్చిన సంగతి తెలిసిందే.

### బాధ్యత మరిస్తే..

# కోర్టు గుమ్మం తొక్కాల్సిందే!

- గుడిసెలపై ఉక్కుపాదం.. భవనాలపై మొక్కుబడి చర్యలు!
- నాలుగు ఇటుకలు తీసి ‘మమ’అనిపించుకున్న అధికారులు.



**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ భూమి పరిరక్షణలో అధికారులు ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తరచూ ప్రకటిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయనే ఆరోపణలకు ఒక చక్కటి ఉదాహరణగా 329 సర్వే నంబర్‌లో ఓ మాజీ కార్పొరేటర్ నిర్మాణం చేసిన భవనం ఇందుకు నిదర్శనం.329 సర్వే నంబర్‌లో సుమారు 283 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి G+4 దానిపైన మరో పెంట్ హౌజ్ నిర్మాణం చేపట్టిన మాజీ కార్పొరేటర్ అధికారులను బాగా మేనేజ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాన్ని చూసీచూడనట్లు వ్యవహరించేందుకు కొందరు అధికారులకు భారీ మొత్తంలో కానుకలు అందినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**చర్యల పేరుతో గోడలకు రంధ్రాలేనా?**
ఇటీవల పేదల గుడిసెలను నేలమట్టం చేసిన అధికారులు మాత్రం పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ భవనాన్ని నిర్మించి అధికారులకు సవాలు విసిరితే... అధికారులు మాత్రం ఆ మాజీ నాయకులకు లొంగిపోయి కేవలం అక్రమ భవనంలోని పైన ఉన్న పెంట్ హౌస్ గోడలకు రంధ్రాలు చేసి మమ అనిపించుకున్నారు.ఈ నిర్మాణం వెనుక మాజీ కార్పొరేటర్ ది కావడంతో అధికారులు సహకరించినట్లు ప్రజలు భావిస్తున్నారు. వాస్తవానికి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారులు మాత్రం అడ్డగోలుగా లక్షలు తీసుకొని “మీకేం పర్వాలేదు... దర్జాగా కట్టుకోండి” అంటూ భరోసా కల్పిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధ్యత కలిగిన అధికారులుగా పేద పెద్ద తేడాలను బట్టి వ్యవహరించకూడదని తెలిసినప్పటికీ డబ్బులకు లొంగుతున్నట్లు స్పష్టమవుతుంది.

**329 సర్వేలో అక్రమాలపై ఉన్నతాధికారుల నిఘా అవసరం.**
గాజుల రామారాం సర్కిల్ పరిధిలో సర్వే నంబర్ 329లో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో




పనిచేస్తున్న రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులకు కొందరు స్థానిక నేతలతో సన్నిహిత సంబంధాలు ఉండటం వల్ల అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ బలహీనపడుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే అక్రమ నిర్మాణదారులు నిబంధనలను పట్టించుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములు, అనుమతులకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదని వారు పేర్కొంటున్నారు.ప్రత్యేకంగా సర్వే నంబర్ 329లో సుమారు 283 గజాల విస్తీర్ణంలో అక్రమంగా భవనం నిర్మాణం జరిగితే నిర్మాణం ప్రారంభ దశలోనే అధికారులు స్పందించి ఉంటే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం ముందుకు సాగే అవకాశం ఉండేది కాదని స్థానికులు అంటున్నారు.ఈ నేపథ్యంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సిటీ ప్లానింగ్ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరుపై ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ అక్రమ నిర్మాణాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఆరోపణలను ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు నిర్మాణదారులపైనా చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నల్లచెరువు బేబీ పాండ్‌లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సమీక్ష

### భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు..
### ట్రాఫిక్, బందోబస్తుపై ప్రత్యేక దృష్టి



**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)**గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ సమీక్షించారు. నల్లచెరువు బేబీ పాండ్‌లో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఆమె.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి, సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.
నిమజ్జన ప్రాంతంలో బందోబస్తు, సీసీటీవీ నిఘా, క్రేన్ల ఏర్పాటు, విద్యుత్ వెలుగులు, ట్రాఫిక్ నియంత్రణ, జనసందోహం నిర్వహణ తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్ రాకపోకలు సజావుగా సాగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా నిమజ్జన ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం పనితీరును కూడా ఆమె పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
గణేష్ నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు అన్ని శాఖల



అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సీపీ సుమతి ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిఘాను మరింత పటిష్టం చేయాలని సూచించారు.



## మాజీ సీఎం విజయన్‌పై యుడిఎఫ్ కక్షసాధింపు చర్యలు..



**హైదరాబాద్ :** కేరళం అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆయన కుమార్తె టి.వీణా, మాజీ మంత్రి, వీణా భర్త పి.ఎ.మహ్మద్ రియాజ్‌లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలు కొనసాగుతున్నాయి. సిఎంఆర్ఎల్ -- ఎక్సలాజిక్ ముడుపుల కేసులో యుడిఎఫ్ ప్రభుత్వం విజయన్‌పై కక్షసాధింపు చర్యలకు దిగింది. ఈ కేసులో మంగళవారం పోలీస్ విచారణకు ఆదేశించింది. ‘చట్టపరమైన ఆవశ్యకత’ ప్రభుత్వ నిర్ణయానికి కారణమని హోంమంత్రి రమేష్ చెన్నితాల పేర్కొన్నారు.‘విజయ్ మదన్‌లాల్ చౌదరి వర్సెస్ కేంద్ర ప్రభుత్వం’ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 66(2) కింద ఈడీ అధికారికంగా అందించే సమాచారంపై సంబంధిత చట్ట అమలు సంస్థలు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అడ్వకేట్ జనరల్ ఇచ్చిన న్యాయ సలహా ప్రకారం కూడా ఈ విషయంలో ప్రభుత్వం లేదా పోలీసులకు మినహాయింపు లేదని తెలిపారు. అయితే, అనుమానిత వాణిజ్య మోసం లేదా అవినీతి కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అనేది ప్రాథమిక విచారణలో గుర్తించదగిన నేరం వెలుగులోకి వచ్చిందా లేదా అనే అంశంపై ఆధారపడి ఉంటుందని 2013లో ‘లలితా కుమారి వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్’ కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని చెన్నితాల పేర్కొన్నారు.

బుధవారం,
సెప్టెంబర్ 23, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# సంతానం కోసం పూజించే దేవుడు- కుజ, రాహుకేతు దోషాలకు పరిహారంగా భావించే సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన ఇదే!



తారకాసుర సంహారం కోసం జన్మించిన సుబ్రహ్మణ్యేశ్వరుడు కారణజన్ముడు. కుజ గ్రహానికి అధిపతి సుబ్రహ్మణ్యుడు. సర్ప రూపుడైన సుబ్రహ్మణ్యుని అధీనంలో ఉండే సర్ప గ్రహాలు రాహుకేతువులు. సంతాన ప్రాప్తి కలిగించే ఆరాధ్యదైవం సుబ్రహ్మణ్యుడు!

**తారకాసుర సంహారం కోసమే కుమార సంభవం**

దేవగణానికి సర్వసేనాధిపతిగా పురాణాలు చెబుతున్న కుమార స్వామి సర్వశక్తిమంతుడు. ఆది దంపతులైన శివపార్వతులకు ముద్దుల తనయుడు సుబ్రహ్మణ్యుడు. హిరణ్యకశ్యపుని కుమారుడు 'నీముచి'. 'నీముచి' కొడుకు తారకాసురుడు. తారకాసురుడు రాక్షసుడు. అతడు పరమేశ్వరుడి గురించి ఘోర తపస్సు చేసి ఒక బాలుడి చేతిలో తప్ప అన్యుల వల్ల తనకు మరణం లేకుండా వరం పొందుతాడు.

**పరమ శివుని శరణు వేడిన దేవతలు**

తారకుడి బాధలు పడలేక దేవతలు తమకొక శక్తిమంతుడైన బాలుడ్ని ప్రసాదించమని శివుడ్ని వేడుకున్నారట. తదనంతర కాలంలో శివపార్వతులకు కుమారస్వామి జన్మించాడు. కుమారస్వామి దేవతలకు సేనానిగా నిలిచి తారకుడ్ని సంహరించాడు. తారకాసుర సంహారం తరువాత సుబ్రహ్మణ్యుడు కొన్ని క్షేత్రాలలో స్వయంభువుగా వెలిసాడు. పురాణాల ప్రకారం సర్ప రూపుడైన సుబ్రహ్మణ్యేశ్వరుడు కుజునకు అధిష్టాన దైవం. రాహువునకు సుబ్రహ్మణ్యస్వామి, సర్పమంత్రాల ం అధిష్టాన దైవాలు. కొందరు కేతు దోష పరిహారానికి కూడా సుబ్రహ్మణ్య స్వామికి సర్ప పూజలు జరిపించడం చూస్తుంటాం.
కుజ గ్రహానికి అధిపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సర్వశక్తిమంతుడైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పిలిచిన వెంటనే పలికే దైవం. మానవుని దైనందిన జీవితంలో కుజునికి అత్యంత ప్రాధాన్యం ఉంది. కుజుడు మనిషికి శక్తిని, ధనాన్ని ధైర్యాన్నిస్తాడు. అందువల్ల సుబ్రహ్మణ్యుని ఆరాధిస్తే ఆరాధన చేస్తే అవన్నీ మానవులకు సమకూరుతాయి. అలాగే సుబ్రహ్మణ్యేశ్వరుడు సర్పరూపుడు కావడంవల్ల, సర్పగ్రహాలైన రాహుకేతువులు సుబ్రహ్మణ్య స్వామి ఆధీనంలో ఉంటారని జ్యోతిష్య గ్రంథాలు చెబుతున్నాయి. అందువల్ల సుబ్రహ్మణ్య ఆరాధనం, సుబ్రహ్మణ్య పూజ సర్వ శుభాలనిచ్చి, రాహుకేతు దోషాలకు కూడా పరిహారంగా భావించబడుతోంది.

**పగడపు పూజ**

మంగళవారం తో పాటు, శుద్ధ షష్టి, మృగశిర, చిత్త, ధనిష్ట ఏ నక్షత్రం కలిసిన రోజైనా కుజునికి, సుబ్రహ్మణ్యేశ్వరునికి ప్రీతికరం. ఆ రోజున సుబ్రహ్మణ్య మంత్రం, కుజ మంత్రం జపించాలి. అనంతరం సుబ్రహ్మణ్య కుజులకు అష్టోత్తర, శత నామావళితో పూజ చేయాలి. ఇలా తొమ్మిది రోజులు జపమూ, పూజ చేసి చంద్ర లేదా మోదుగ పుల్లలతో నెయ్యి తేనెలతో తొమ్మిది మార్లకు తగ్గకుండా హోమం చేసి దాని ఫలితాన్ని పగడానికి ధారపోసి ఆ పగడాన్ని ధరిస్తే సమస్త కుజ దోషాలు తొలగుతాయని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతారు. అందువల్ల కుజ గ్రహ దోష పరిహారం జరిగి సుబ్రహ్మణ్య స్వామి అనుగ్రహం కూడా కలుగుతుందంటారు.

**కాలసర్ప దోషం పోగొట్టే పరిహారం**

జాతకంలో కాలసర్ప దోషం ఉన్నవారు, కేతు దోషం ఉన్నవారు సుబ్రహ్మణ్య ఆరాధన చేయడం అన్ని విధాలా శ్రేయస్కరం. ఆ స్వామి జపం సర్వ విధాలా మేలు చేస్తుంది. అలాగే రాహు మంత్రం, సుబ్రహ్మణ్య మంత్రం సంపుటి చేసి జపించి సర్వ మంత్రాలు చదువుతూ, పగడాన్ని ధరిస్తే మేలు జరుగుతుంది. ఈ పూజల వల్ల రాహు గ్రహం అనుగ్రహం కలుగుతుంది.

**సంతాన కారకుడు**

సంతాన ప్రాప్తి కోసం మహిళలు ఎక్కువగా ఆరాధించే దైవం సుబ్రహ్మణ్యేశ్వరుడు. సుబ్రహ్మణ్యేశ్వరుడు బాలుడి రూపంలో దర్శనమిస్తాడు కాబట్టి, ఆ కుమారస్వామి తన రూపంతో సంతానం లేనివారికి బిడ్డలను ప్రసాదిస్తాడని భక్తులు నమ్ముతారు.
సర్వ శక్తులను ప్రసాదించే సుబ్రహ్మణ్య ఆరాధనంసుబ్రహ్మణ్య ఆలయాలలో సంతానం లేని దంపతులు పూజలు చేయడం తరచుగా చూస్తుంటాం. సంతాన ప్రాప్తిని కోరే వారు వెండి సర్పానికి సుబ్రహ్మణ్య, కేతు మంత్రాలతో 21సార్లు పాలతో అభిషేకించి ఆ పాలను సేవిస్తే సత్సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. అలాగే ఏదైనా పుట్టకు నమస్కరించి పుట్ట చుట్టూ 21 లేదా 108 సార్లు మండలం అంటే 40 రోజుల పాటు ప్రదక్షిణలు చేస్తే సంతానం కలుగుతుందని అంటారు. అందువల్ల సుబ్రహ్మణ్య ఆరాధన సర్వ క్లేశాలను దూరం చేసి, సర్వశక్తులను ఇస్తుందని అంటారు. మనం కూజాతకంలో కాలసర్ప దోషం ఉన్నవారు, కేతు దోషం ఉన్నవారు సుబ్రహ్మణ్య ఆరాధన చేయడం అన్ని విధాలా శ్రేయస్కరం. ఆ స్వామి జపం సర్వ విధాలా మేలు చేస్తుంది. అలాగే రాహు మంత్రం, సుబ్రహ్మణ్య మంత్రం సంపుటి చేసి జపించి సర్వ మంత్రాలు చదువుతూ, పగడాన్ని ధరిస్తే మేలు జరుగుతుంది. ఈ పూజల వల్ల రాహు గ్రహం అనుగ్రహం కలుగుతుంది.
– మంగళవారం రోజు సుబ్రహ్మణ్యుని పూజించి సకల శుభాలు పొందుదాం. ఓం శ్రీ సుబ్రహ్మణ్య స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# మీరు భోజనానికి ఏ 'పాత్రలు' వాడుతున్నారు? - వీటిల్లో తినడం మంచిదికాదట!



ఆధునిక జీవితంలో ప్లాస్టిక్, ఫైబర్, సిరామిక్ ప్లేట్లలో భోజనం చేయడం అలవాటుగా మారిపోయింది. వంటకాలు రుచిగా ఉన్నాయా? ఆరోగ్యకరమైనవి తింటున్నామా? అనే దానిపై పెట్టే శ్రద్ధ, ఏ పాత్రలో తింటున్నాం అనే దానిపై పెట్టడం లేదు. కానీ, పూర్వీకులు వండిన ఆహారానికే కాదు, వడ్డించే పాత్రలకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు. ఒక్కో లోహానికి ఒక్కో ప్రత్యేక గుణం ఉంటుందని, ఆయా పాత్రల్లో భోజనం చేస్తే శరీరంలోని ముఖ్య దేహ గుణాలు సమతుల్యమవుతాయని ఆయుర్వేద శాస్త్రం చెబుతోంది. ఇత్తడి, కంచు నుంచి మొదలుకొని పచ్చని విస్తరాకుల వరకు, ఏ పాత్రలో భోజనం చేస్తే ఆరోగ్యానికి ఎంత మేలు జరుగుతుందో తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వీసీ రాణి సదాశివమూర్తి ఇలా వివరిస్తున్నారు. బంగారు పాత్రలు : బంగారు పాత్రల్లో ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలోని ముఖ్య దేహ గుణాలు (వాత, పిత్త, కఫ) అదుపులో ఉంటాయి. మెదడుకు సంబ ధించిన సమస్యలకు ఇది చెక్ పెడుతుంది. సంపూర్ణ ఆరోగ్యాన్ని, స్థిరత్వాన్ని ఇస్తుందని చెబుతున్నారు. వెండి పాత్రలు : వెండి కంచంలో తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. శరీరంలోని అధిక వేడిని ఇది లాగేసుకుంటు ంది. కఫ, వాత గుణాలను సమతుల్యంగా ఉంచుతుంది. కంచు పాత్రలు : కంచు పాత్రల్లో భోజనం చేయడం జ్ఞాపకశక్తికి ఎంతో మంచిది. ఇది ఆహారానికి రుచిని అద్దడంతో పాటు శరీరంలో రక్త ప్రసరణను, ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తుంది. ఇత్తడి పాత్రలు : ఈ పాత్రల్లో భోజనం చేయడం వల్ల వాత గుణం, శరీరంలో వేడి కాస్త పెరుగుతాయి. ఇది ఉదరంలోని క్రిములను, కఫాన్ని నాశనం చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది.
ఇనుము, ఉక్కు పాత్రలు : వీటిలో ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేకూరుస్తుంది. శరీరంలో వాపులు, తెల్ల మచ్చలు, కామెర్లు వంటి వ్యాధుల నివారణకు దోహదపడుతుంది. ఆకులు/విస్తరాకులు : అరటి లేదా ఇతర విస్తరాకుల్లో భోజనం చేయడం అత్యుత్తమ సహజ పద్ధతి. ఇది ఆహారానికి రుచిని, తినాలనే కోరికను పెంచుతుంది. అన్నిటి కంటే ముఖ్యంగా ఆహారంలోని విషతుల్యాలను, మలినాలను లాగేసుకుంటుందని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు. రొమ్ము క్యాన్సర్ ముప్పు ను తగ్గించే సూపర్ ఫుడ్స్ – ఆహారంలో వీటిని చేర్చుకుంటే మేలంటున్న నిపుణులు! ఈ పాత్రలు వద్దట! :రాతి, మట్టి పాత్రలు : భోజనం చేయడానికి రాతి, మట్టి పాత్రలు వాడటం ఆరోగ్యానికి శ్రేయస్కరం కాదని ఆయుర్వేదం సూచిస్తోంది. చెక్క పాత్రలు : ఈ పాత్రల్లో తింటే ఆహారం రుచిగా అనిపించినప్పటికీ, శరీరంలో కఫాన్ని వృద్ధి చేస్తాయి. దేహ తత్వాలు! :వాతం : రక్త ప్రసరణ, శ్వాసక్రియ, నరాల ప్రసారాలు, నాడీ వ్యవస్థ కదలికలను నియంత్రిస్తుంది. పిత్తం : జీర్ణక్రియ, ఆహారాన్ని శక్తిగా మార్చడం (మెటబాలిజం), శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీక రించడం దీని బాధ్యత. కఫం : శరీరానికి బలాన్ని, స్థిరత్వాన్ని ఇవ్వడం, కీళ్లకు తేమను అందించడం రోగనిరోధక శక్తిని పెంచడం. తాగునీటికి ఏది మేలు? : నీరు తాగడానికి పైన పేర్కొన్న లోహ పాత్రలన్నీ మంచివే. అవి అందుబాటులో లేనప్పుడు మట్టి కుండలు అత్యుత్తమం. ఇక స్ఫటికం, గాజు, వైఢూర్యం లాంటి వాటితో చేసిన పాత్రలు చలవ చేసే గుణాన్ని కలిగి ఉంటాయి. : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# మెటా వన్ సబ్‌స్క్రిప్షన్ సర్వీస్ లాంఛ్: ఫీచర్లు, ప్లాన్లు, ధరల వివరాలు ఇవే!



సోషల్ మీడియా దిగ్గజం మెటా సరికొత్త సబ్‌స్క్రిప్షన్ సర్వీస్‌ను ప్రారంభించింది. 'మెటా వన్' పేరుతో ఈ సేవలను తీసుకొచ్చింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్, మెటా ఏఐలలో ఈ సర్వీస్ అందుబాటులో ఉంటుంది. ఈ సబ్‌స్క్రిప్షన్ ద్వారా యూజర్లు మరింత అధునాతన ఏఐ ఫీచర్లను వినియోగించుకోవచ్చు. ఎక్స్‌ప్రెషన్ సంబంధిత ఫీచర్లలోనూ అదనపు ప్రయోజనాలు లభిస్తాయి. ముఖ్యంగా క్రియేటర్లు, వ్యాపార వినియోగదారుల కోసం ప్రత్యేక ప్రొఫెషనల్ టూల్స్‌ను అందిస్తున్నట్లు మెటా ప్రకటించింది. అయితే మెటా యాప్‌ల ప్రధాన అనుభవం యథావిధిగా ఉచితంగానే కొనసాగుతుందని కంపెనీ స్పష్టం చేసింది. అదనపు ఫీచర్లు కావాలనుకునే వారికి మాత్రమే ఈ సబ్‌స్క్రిప్షన్ ఉపయోగపడుతుంది. ఇప్పటికే 50కి పైగా ప్రీమియం ఫీచర్లను అందుబాటులోకి తెచ్చినట్లు మెటా తెలిపింది. ఇప్పటివరకు 15 మిలియన్లకు పైగా యూజర్లు సబ్‌స్క్రిప్షన్, ట్రయల్స్ తీసుకున్నారని వెల్లడించింది. రానున్న రోజుల్లో మరిన్ని ఫీచర్లను జోడించనున్నట్లు పేర్కొంది. త్వరలో జుఽఱం యాప్, ౹ా× +శ్రీఽంంవంలలోనూ మెటా వన్ సేవలు విస్తరించనున్నాయి. మెటా వన్ ధరలు, లభ్యత: మెటా వన్ ప్లాన్‌లు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయి. సింగిల్ యాప్ ప్లాన్‌లు నెలకు 2.99 డాలర్ల నుంచి ప్రారంభం కానున్నాయి. ఏఐ-ఫోకస్డ్ వ్యక్తిగత బండిల్స్ నెలకు 7.99 డాలర్ల నుంచి మొదలవుతాయి. ఇక క్రియేటర్, బిజినెస్ బండిల్స్ 14.99 డాలర్ల నుంచి ప్రారంభమై అత్యంత అధునాతన బిజినెస్ టైర్‌కు 499 డాలర్ల వరకు ఉన్నాయి. వ్యక్తిగత ప్లాన్‌లలో ఇన్‌స్టాగ్రామ్ ప్లస్, ఫేస్‌బుక్ ప్లస్, వాట్సాప్ ప్లస్ ఉంటాయి. అయితే కోర్, ప్రీమియం బండిల్స్ ఈ ఫీచర్లతో పాటు మరింత ఎక్కువ ఏఐ వినియోగాన్ని కలిపి అందిస్తాయి. బిజినెస్ ప్లాన్‌లలో బేసిక్ ప్రెజెన్స్-బిల్డింగ్ టూల్స్‌తో కూడిన ఎసెన్షియల్ నుంచి, పెద్ద టీమ్స్‌కు, ఎక్కువ యూసేజ్ లిమిట్స్ అవసరమయ్యే వారి కోసం ఎక్స్‌పర్ట్, మ్యాక్స్ టైర్ల వరకు ఉన్నాయి.

# కన్య సంక్రమణం వేళ సూర్య భగవానుడిని ఇలా పూజిస్తే- కీర్తి, విజయసిద్ధి ఖాయం!



కన్య సంక్రమణం వేళ సూర్య భగవానుడిని ఇలా పూజిస్తే- కీర్తి, విజయసిద్ధి ఖాయం!
సూర్యుని రాశి మార్పుతో ఏర్పడే సంక్రమణం. సింహ రాశి నుంచి కన్య రాశిలోకి ప్రవేశించనున్న సూర్యభగవానుడు. పితృ దేవతలకు ప్రీతికరం సంక్రమణం. కన్య సంక్రమణం రోజు చేసే సూర్య ఆరాధనతో విజయ సిద్ధి.
సంక్రమణం అంటే?
సంక్రమణం లేదా సంక్రాంతి అంటే సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి ప్రవేశించడం లేదా మారడం అని అర్థం. ఒక సంవత్సర కాలంలో సూర్యుడు ద్వాదశ రాశులలో సంచరిస్తాడు. సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి మారుతున్న ఆ సమయాన్నే సంక్రమణం అంటారు.
ఏడాదిలో 12 సంక్రాంతులు
సూర్యుడు ప్రతి నెలా ఒక రాశిలోకి మారుతాడు కాబట్టి, సంవత్సరానికి 12 సంక్రాంతులు వస్తాయి. సూర్యుడు ఏ రాశిలోకి ప్రవేశిస్తే ఆ రాశి పేరుతో సంక్రాంతి ఏర్పడుతుంది. కన్య సంక్రమణం విశిష్టత సూర్యుడు సింహ రాశి నుంచి కన్య రాశిలోకి ప్రవేశించే శుభ సమయాన్ని కన్యా సంక్రమణం లేదా కన్యా సంక్రాంతి అంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 17, గురువారం ఉదయం 07:58 గంటలకు నిమిషాలకు సూర్యుడు కన్యారాశిలోకి ప్రవేశిస్తాడు.
మహా పుణ్యకాల ముహూర్తం:
కన్య సంక్రమణం మహా పుణ్యకాలం ఈ రోజు ఉదయం 07:58 నిమిషాల నుంచి ఉదయం 8:13 నిమిషాల వరకు వ్యాపించి ఉంటుంది. ఈ సమయంలో చేసే నదీ స్నానం, సూర్య ఆరాధన, దానధర్మాలు, పితృదేవతల ఆరాధన సాధారణం కంటే కోటిరెట్ల అధికఫలాన్ని ఇస్తాయని విశ్వాసం. కన్య సంక్రమణం ఎలా జరుపుకోవాలి? కన్య సంక్రమణం పవిత్రమైన రోజున భక్తులు నదీస్నానాలు లేదా పుణ్య జలాల్లో స్నానం చేయడం ఆచారంగా వస్తోంది. దీనివల్ల శరీర, మనః శుద్ధితో పాటు జన్మాంతర పాపాలు తొలగిపోతాయని నమ్ముతారు. సూర్య ఆరాధన:
కన్య సంక్రమణం సూర్యుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం సంప్రదాయం. పరమ పవిత్రమైన ఈ రోజు సూర్యోదయం తోనే నిద్ర లేచి నదీస్నానం చేయాలి. అనంతరం ఒక రాగి పాత్రలో నీటిని తీసుకుని అందులో అక్షింతలు, ఎర్రని పూలు వేసి సూర్యునికి అర్ఘ్యం సమర్పించాలి. అనంతరం సూర్యునికి అభిముఖంగా నిలబడి ఆదిత్య హృదయం పారాయణ చేయారాగి పాత్రలో నీటిని తీసుకుని అందులో జస్సు లభిస్తుందని శాస్త్ర వచనం. జరాగి పాత్రలో నీటిని తీసుకుని అంద పితృ దేవతల ఆరాధనరాగి పాత్రలో నీటిని తీసుకుని అందులో
పవిత్రమైన కన్య సంక్రమణం రోజు నదీతీరంలో గతించిన పితృ దేవతలకు పిండ ప్రదానాలు, జల, తిల తర్పణాలు విడిచి పెట్టడం వలన వారికి సద్గతులు లభిస్తాయని విశ్వాసం. అంతేకాదు ఈ రోజు బ్రాహ్మణులకు పితృ దేవతల పేరిట దానధర్మాలు చేయడం వలన వంశాభివృద్ధి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పితృపక్షాలు గా పిలవబడే మహాలయ పక్షాలలో వచ్చే ఈ కన్యా సంక్రమణం సందర్భంగా చేసే పిండ ప్రదానాలు, దానాలతో పితృ దేవతలు ప్రీతి చెందుతారని శాస్త్రం చెబుతోంది.
జాతకంలో బలపడే సూర్య స్థానం
జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఒక వ్యక్తి జీవితంలో సూర్యుడు బలహీనంగా ఉంటే వృత్తి పరంగా అనేక సమస్యలు, ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కన్యా సంక్రమణం రోజు చేసే స్నాన, దాన, జపాల వలన జాతకంలో సూర్యుని స్థానం బలపడుతుంది. ఆర్థిక పరమైన, ఆరోగ్య పరమైన సమస్యలు తగ్గుముఖం పడతాయి. మరో ముఖ్య విశేషం ఏమిటంటే జాతకంలో సూర్య స్థానం బలంగా ఉంటే కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. అందుకే ఈ కన్య సంక్రమణం రోజున చేసే సూర్య ఆరాధన వలన కీర్తి ప్రతిష్టలు కూడా వృద్ధి చెందుతాయి. రానున్న కన్య సంక్రమణం రోజు మనం కూడా సూర్య భగవానుని ఆరాధించి, పితృదేవతలకు తర్పణాలు విడిచి పెడదాం! ఆయురారోగ్య ఐశ్వర్యాలను, వంశాభివృద్ధిని పొందుదాం. ఓం శ్రీ ఆదిత్యాయ నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. తీసుకుని అందులో
పవిత్రమైన కన్య సంక్రమణం రోజు నదీతీరంలో గతించిన పితృ దేవతలకు పిండ ప్రదానాలు, జల, తిల తర్పణాలు విడిచి పెట్టడం వలన వారికి సద్గతులు లభిస్తాయని విశ్వాసం. అంతేకాదు ఈ రోజు బ్రాహ్మణులకు పితృ దేవతల పేరిట దానధర్మాలు చేయడం వలన వంశాభివృద్ధి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పితృపక్షాలు గా పిలవబడే మహాలయ పక్షాలలో వచ్చే ఈ కన్యా సంక్రమణం సందర్భంగా చేసే పిండ ప్రదానాలు, దానాలతో పితృ దేవతలు ప్రీతి చెందుతారని శాస్త్రం చెబుతోంది.
జాతకంలో బలపడే సూర్య స్థానం
జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఒక వ్యక్తి జీవితంలో సూర్యుడు బలహీనంగా ఉంటే వృత్తి పరంగా అనేక సమస్యలు, ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కన్యా సంక్రమణం రోజు చేసే స్నాన, దాన, జపాల వలన జాతకంలో సూర్యుని స్థానం బలపడుతుంది. ఆర్థిక పరమైన, ఆరోగ్య పరమైన సమస్యలు తగ్గుముఖం పడతాయి. మరో ముఖ్య విశేషం ఏమిటంటే జాతకంలో సూర్య స్థానం బలంగా ఉంటే కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. అందుకే ఈ కన్య సంక్రమణం రోజున చేసే సూర్య ఆరాధన వలన కీర్తి ప్రతిష్టలు కూడా వృద్ధి చెందుతాయి. రానున్న కన్య సంక్రమణం రోజు మనం కూడా సూర్య భగవానుని ఆరాధించి,

# డీ'ఎస్సీ రగడజగన్ గవర్నర్ భేటీ

- ఏపీలో వేడెక్కిన రాజకీయం డీఎస్సీ నియామకాలపై రాజకీయ రచ్చ గవర్నర్‌ను కలవనున్న జగన్ఈ వివాదంపై గవర్నర్‌కు జగన్ ఫిర్యాదుడీఎస్సీ, కార్యకర్తలపై దాడులే ప్రధాన అంశాలు



ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ నియామకాల వ్యవహారం రోజురోజుకూ రాజకీయంగా వేడెక్కుతోంది. ఉపాధ్యాయ నియామకాల్లో అవకతవకలు జరిగాయంటూ వైఎస్సార్‌సీపీ ఆరోపణలు చేస్తుండగా.. నియామక ప్రక్రియ నిబంధనల ప్రకారమే జరిగిందని కూటమి ప్రభుత్వం చెబుతోంది. ఈ వివాదం ఇప్పుడు విజయవాడ కేంద్రంగా మరోసారి చర్చనీయాంశమైంది. సెప్టెంబర్ 21న విజయవాడలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నిరసనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు నిరసనను అడ్డుకోవడంతో పలువురు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.అసలు ఈ డీఎస్సీ వివాదం ఎక్కడ మొదలైంది ప్రధానంగా మెగా డీఎస్సీ-2025లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా నియామకాలపై ప్రశ్నలు తలెత్తాయి. వైఎస్సార్‌సీపీ నేతలు కొందరు అభ్యర్థుల అర్హతలు, సర్టిఫికెట్ల పరిశీలన, వెరిఫికేషన్ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక అభ్యర్థికి టెట్‌లో వచ్చిన మార్కులు, ఆ తర్వాత జరిగిన అర్హత పరిశీలనపై అధికారులు ఇచ్చిన వివరణల్లో పరస్పర విరుద్ధతలు ఉన్నాయని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. ఒక అభ్యర్థి ఏడు దశల పరిశీలనను ఎలా దాటారని ఆయన ప్రశ్నించారు. అయితే ఇవి వైఎస్సార్‌సీపీ చేసిన ఆరోపణ లేనని, వాటిపై విచారణ జరుపుతున్నామని అధికారులు చెబుతున్నారు.వివాదంలో మరో కీలక అంశం స్పోర్ట్స్ కోటా. 2025 మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 372 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసినట్లు ప్రభుత్వం చెబుతుంది. ఈ పోస్టులకు రాత పరీక్ష లేకుండా ఎంపికలు జరిగాయని, సర్టిఫికెట్ల ఆధారంగా నియామకాలు చేపట్టారని సమాచారం. ఎంపికైన ఉపాధ్యాయులు మాత్రం తమ నియామకాలు నిబంధనల ప్రకారమే జరిగాయని, తమ క్రీడా ప్రతిభకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే ధ్రువపత్రాల ఆధారంగానే ఉద్యోగాలు పొందామని చెబుతున్నారు. దీంతో ఒకవైపు ఆరోపణలు, మరోవైపు ఎంపికైన అభ్యర్థుల వివరణల మధ్య అసలు నిజానిజాలు తేల్చాలన్న డిమాండ్ పెరుగుతోంది.ఈ నేపథ్యంలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గవర్నర్‌ను కలవాలనుకోవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. డీఎస్సీ నియామకాలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని, వివాదాస్పద అంశాలపై పూర్తి స్థాయి విచారణ అవసరమని వైఎస్సార్‌సీపీ ఇప్పటికే డిమాండ్ చేస్తోంది. జగన్ గతంలోనే ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని కూడా డిమాండ్ చేశారు. ఇప్పుడు గవర్నర్‌ను కలిసి డీఎస్సీ నియామకాలపై తమ అభ్యంతరాలు, అభ్యర్థుల ఫిర్యాదులు, విజయవాడలో చోటుచేసుకున్న పరిణామాలను వివరించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.విజయవాడలో జరిగిన తాజా పరిణామాలు ఈ వివాదాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాయి. శాప్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నిరసనకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. అనంతరం పోలీసులు లాఠీచార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారని సమాచారం. అదే సమయంలో డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు కూడా అక్కడికి చేరుకుని తమపై వస్తున్న ఆరోపణలను ఖండించారు. ఇరువర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి కేసులు కూడా నమోదైనట్లు తాజా సమాచారం. ఇక ఈ వ్యవహారంలో ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య రాజకీయ వాదన కూడా తీవ్రంగా మారుతోంది. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని వైఎస్సార్‌సీపీ చెబుతుండగా..., అధికార పక్ష నేతలు ఆ ఆరోపణలను ఖండిస్తున్నారు. మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు కూటమి నాయకులు కూడా జగన్ ఆరోపణలను తప్పుబట్టారు. మరోవైపు, ఎంపికైన ఉపాధ్యాయులు తమ నియామకాలను సమర్థించుకుంటున్నారు. దీంతో డీఎస్సీ వివాదం కేవలం ఉద్యోగ నియామకాల అంశంగా కాకుండా, రాజకీయ ఆరోపణలు..ప్రభుత్వ సమాధానాలు..అభ్యర్థుల భవిష్యత్తు అనే మూడు కోణాల్లోకి వెళ్లింది. మరోవైపు బుధవారం సాయంత్రం 5 గంటలకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను కలవనున్నారు. ఇప్పుడు జగన్ గవర్నర్‌ను కలిసిన తర్వాత ఎలాంటి అంశాలను ప్రస్తావిస్తారు..? గవర్నర్ కార్యాలయం నుంచి ఎలాంటి స్పందన వస్తుంది..? డీఎస్సీపై స్వతంత్ర విచారణకు ఏమైనా ముందడుగు పడుతుందా? అన్నదే తదుపరి కీలక ప్రశ్నగా మారింది.

# ఫాతిమా వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి ఎ. శ్రీదేవి

- క్రైమ్ బ్యూరో చీఫ్, అమీర్ హుస్సేన్



హైదరాబాద్‌లోని నాంపల్లి సెషన్స్ డివిజన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఏ) కార్యదర్శి శ్రీమతి ఎ. శ్రీదేవి, హైదరాబాద్‌లోని ఫలక్‌నుమాలో ఉన్న ఫాతిమా వృద్ధాశ్రమాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా, ఆమె అక్కడ నివసిస్తున్న వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ ఇన్‌ఛార్జ్ మరియు హైకోర్టు న్యాయవాది అయిన శ్రీ సయ్యద్ అబ్దుల్ వషీ మరియు సిబ్బంది నుండి అక్కడి వసతులు, ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు మరియు పరిశుభ్రత ప్రమాణాల గురించి వివరాలు సేకరించారు.అక్కడ అందుతున్న సేవలను పరిశీలించిన తర్వాత, శ్రీమతి ఎ. శ్రీదేవి వృద్ధుల అవసరాలు మరియు సమస్యల గురించి స్వయంగా తెలుసుకున్నారు. వృద్ధులకు గౌరవప్రదమైన జీవనం, భద్రత, మంచి ఆరోగ్యం మరియు మానసిక ప్రశాంతత లభించేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె నొక్కి చెప్పారు.శ్రీమతి ఎ. శ్రీదేవి ఆశ్రమ ఇన్‌ఛార్జ్ మరియు సిబ్బందితో కలిసి వృద్ధులతో సహపంక్తి భోజనం చేశారు. వారితో కలిసి భోజనం చేయడం ద్వారా ఆమె వారి పట్ల ఆప్యాయతను మరియు అనుబంధాన్ని చాటుకున్నారు.ఆమె వృద్ధుల హక్కులు, వారికి లభించే చట్టపరమైన రక్షణలు మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా న్యాయ సహాయం అవసరమైన వృద్ధులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని ఆమె వారికి తెలియజేశారు.

ఆస్తి, వారసత్వ హక్కులు లేదా కుటుంబ సభ్యుల నుండి నిర్లక్ష్యం మరియు వేధింపులకు సంబంధించిన సమస్యలు ఎదురైతే, వృద్ధులు సంబంధిత న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. అవసరమైనప్పుడు న్యాయ సహాయం, కౌన్సెలింగ్ మరియు ఇతర సేవలను అందించడానికి డిఎల్ఎస్ఏ (జిల్లా న్యాయ సేవాధికార సంస్థ) సిద్ధంగా ఉందని తెలిపారు.ఆశ్రమ ఇన్‌ఛార్జ్ మరియు హైకోర్టు న్యాయవాది అయిన శ్రీ సయ్యద్ అబ్దుల్ వషీ మరియు సిబ్బంది, అక్కడ వృద్ధులకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. వృద్ధుల పట్ల సిబ్బంది చూపిస్తున్న శ్రద్ధ మరియు సంరక్షణను శ్రీమతి ఎ. శ్రీదేవి అభినందించారు.ఈ కార్యక్రమంలో వృద్ధుల అనుభవాలు మరియు అవసరాలను తెలుసుకోవడానికి వారితో సమయం గడపడం ద్వారా, వారిలో ఆప్యాయత మరియు భరోసా భావనను పెంపొందించారు. ప్రభుత్వ మరియు న్యాయ సేవా సంస్థల ద్వారా లభించే పథకాలు మరియు సేవలు వృద్ధుల సంక్షేమం కోసం వారికి చేరేలా చూడాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పబడింది.

# హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ శ్రీ నోరి లక్ష్మి భాస్కర్‌పై అక్రమ ఆస్తుల కేసు నమోదు.

- అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో అదనపు మెడికల్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శ్రీ నోరి లక్ష్మి భాస్కర్ (తండ్రి పేరు: సత్యనారాయణ, వయస్సు 56 ఏళ్లు, నివాసం: ఫ్లాట్ నం. 811, ఎ-బ్లాక్, కల్పతరు అపార్ట్‌మెంట్స్, ఎర్రగడ్డ, హైదరాబాద్)పై అక్రమ ఆస్తుల కేసు నమోదైంది. తన ఉద్యోగ కాలంలో అవినీతి పద్ధతులు మరియు అక్రమ మార్గాల ద్వారా తన తెలిసిన ఆదాయ వనరులకు మించి ఆస్తులను కూడబెట్టినట్లు ఆరోపణలు రావడంతో ఈ కేసు నమోదు చేశారు.అవినీతి నిరోధక చట్టం-1988 (2018 సవరణతో)లోని సెక్షన్లు 13(1)(ఏ) మరియు 13(2) ప్రకారం ఇది శిక్షార్హమైన నేరం కావడంతో, 22-09-2026న ఆయన నివాసంలోనూ, అలాగే ఆయన బంధువులు, స్నేహితులు, బినామీలు మరియు ఇతర సన్నిహితులకు చెందిన ఏడు ఇతర ప్రదేశాలలోనూ సోదాలు నిర్వహించారు. ఈ సోదాల సమయంలో... ఒక హై-రైజ్ గేటెడ్ కమ్యూనిటీలో 4-బెడ్‌రూమ్ ఫ్లాట్, కూకట్‌పల్లిలోని హై-రైజ్ గేటెడ్ కమ్యూనిటీలో రెండు 3-బెడ్‌రూమ్ ఫ్లాట్లు, మాణికొండ-పేట్‌బషీరాబాద్-కూకట్‌పల్లి ప్రాంతాలలో ఐదు 2-బెడ్‌రూమ్ ఫ్లాట్లు, యాదాద్రి-నందిగావు-షమీర్‌పేట్ ప్రాంతాలలో నాలుగు ఖాళీ స్థలాలు (ప్లాట్లు), విశాఖపట్నం నగరంలో 800 చదరపు గజాల ఖాళీ స్థలం, రూ. 41,00,000 బ్యాంక్ నిల్వలు, రూ. 12,00,000 పోస్టాఫీసు డిపాజిట్లు, ప్రైవేట్ ఆర్థిక సంస్థలలో రూ. 35,00,000 పెట్టుబడులు, మ్యూచువల్ ఫండ్స్‌లో రూ. 29,55,000 పెట్టుబడులు, సుమారు 517.8 గ్రాముల బరువున్న బంగారు ఆభరణాలు, నాలుగు కార్లు (జాగ్వార్, ఆడి, టాటా నెక్సాన్), నాలుగు ద్విచక్ర వాహనాలు (రాయల్ ఎన్‌ఫీల్డ్, వెస్పా, యాక్టివా, యమహా) మరియు రూ. 5,00,000 విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు గుర్తించారు. ఈ ఆస్తుల మొత్తం విలువ రూ. 6,13,00,000గా ఉంది. చరాస్తులు మరియు స్థిరాస్తుల మార్కెట్ విలువ, సంబంధిత పత్రాలలో పేర్కొన్న విలువ కంటే అనేక రెట్లు ఎక్కువగా ఉండవచ్చు.అంతేకాకుండా, డిఆర్‌టి (డెట్ రికవరీ ట్రిబ్యునల్) వద్ద వివాదంలో ఉన్న ఒక ఫ్లాట్‌ను కొనుగోలు చేయడానికి ఆయన రూ. 1,30,00,000/- పెట్టుబడి పెట్టినట్లు తెలిసింది. అలాగే, వివిధ వ్యక్తులకు చేతి అప్పుల రూపంలో మరో రూ. 1,33,00,00 0/- ఇచ్చారు.అదనపు ఆస్తులకు సంబంధించిన తదుపరి పరిశీలన కొనసాగుతోంది. ఈ కేసు దర్యాప్తు దశలో ఉంది.ఫోన్ నంబర్ - 1064 (టోల్-ఫ్రీ నంబర్)కు కాల్ చేయండి.

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగిలంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు టోల్-ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని కోరడమైనది. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ మరియు(గతంలో ట్విట్టర్ - వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ సంప్రదించవచ్చు. తెలంగాణ దీని సంప్రదించడానికి వీలుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో సంబంధించిన కూడా ప్రదర్శించబడింది. బాధితుడు లేదా ఫిర్యాదు దారుని పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.పి.ఆర్.ఓ అవినీతి నిరోధక శాఖ , తెలంగాణ, హైదరాబాద్.

# పారిశ్రామిక ప్రతిభకు ప్రాంతీయ పట్టం

- అక్టోబర్ 16న విజయవాడలో అమరావతి ప్రాంతీయ సదస్సు
- ప్రధాన సదస్సుకు ముందుగా పెట్టుబడులకు అనువైన వాతావరణం
- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అద్భుత అవకాశం
- అన్ని విధాల సహాయసహకారాలు అందించేందుకు సిద్ధం
- ఎంవోయూలతో ఎంఎస్ఎంఈలకు పెద్దఎత్తున అందనున్న ప్రోత్సాహం
- 8 జిల్లాల కలెక్టర్ల సన్నద్ధత సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ, సెప్టెంబర్ 22, 2026:** వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా విశాఖపట్నంలో నవంబర్ 12, 13 తేదీల్లో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు జరగనున్న నేపథ్యంలో దీనికి ముందు విశాఖపట్నం, కాకినాడ, అమరావతి అనంతపురం, తిరుపతి ప్రాంతీయ సదస్సులు జరగనున్నాయని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. అక్టోబర్ 16న విజయవాడలో అమరావతి ప్రాంతీయ సదస్సు జరగనుందని.. ఈ సదస్సు విజయానికి ఎనిమిది జిల్లాల కలెక్టర్లు, అధికారుల సమష్టి కృషి, సమన్వయంతో కృషిచేయనున్నట్లు వెల్లడించారు.మంగళవారం అమరావతి ప్రాంతీయ సదస్సు సన్నద్ధత సమావేశం వర్చువల్‌గా జరగ్గా.. ఈ వీసీకి జిల్లా కలెక్టర్, అమరావతి ప్రాంతీయ సదస్సు మెంబర్ కన్వీనర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్ నుంచి హాజరయ్యారు. అదేవిధంగా గుంటూరు కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, పల్నాడు కలెక్టర్ డా. కృతికా శుక్లా, మార్కాపురం కలెక్టర్ ఎం.విజయ సునీత, ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబు, ఏలూరు కలెక్టర్ కె.వెట్రిసెల్వి, బాపట్ల కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్, కృష్ణా కలెక్టర్ డి.కె.బాలాజీ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అమరావతి ప్రాంతీయ సదస్సుకు ఆయా జిల్లాల నుంచి చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. జిల్లాల ప్రత్యేకతలు, విశిష్ట వనరులు, అవకాశాలకు అనుగుణంగా పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, ఎంఎస్ఎంఈల భాగస్వామ్యం, స్థానిక పరిశ్రమల ప్రోత్సాహం, విద్యా--పరిశ్రమల అనుసంధానంపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విజయవాడలో అమరావతి ప్రాంతీయ సదస్సును పెద్దఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ప్రాంతీయ సదస్సులతో వ్యూహాత్మక ప్రయోజనాలు విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ముందుగా ప్రాంతీయ సదస్సులను నిర్వహించడం ద్వారా పలు వ్యూహాత్మక ప్రయోజనాలను సాధించవచ్చని.. ప్రాంతాల వారీగా ఉన్న ప్రత్యేక పారిశ్రామిక సామర్థ్యాలను వెలికితీయడం, సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడం, అనుబంధ పరిశ్రమలు--రంగాల అభివృద్ధికి ఊతమివ్వడంతో పాటు పెట్టుబడులను వివిధ ప్రాంతాలకు విస్తరించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఎంఎస్ఎంఈలు, స్థానిక పరిశ్రమలను పెట్టుబడిదారులతో అనుసంధానం చేయడం, స్థానిక భాగస్వామ్య వర్గాల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, విద్యాసంస్థలతో పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేయడం వంటి లక్ష్యాలను ప్రాంతీయ సదస్సుల ద్వారా సాధించవచ్చన్నారు. పరిశ్రమలకు అవసరమైన భూములతో పాటు పారిశ్రామిక విధానాల ద్వారా అవసరమైన చేయూత అందించనున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతలు, ఇండస్ట్రీ 4.0, డీప్ టెక్, స్టార్టప్ ఎంటర్‌ప్రైజెస్ వంటి వాటిని కూడా పెద్దఎత్తున ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. ప్రధాన సదస్సుకు ముందుగానే పెట్టుబడులు, పరిశ్రమలు, భాగస్వామ్యాలపై అనుకూల వాతావరణాన్ని సృష్టించేందుకు వేదిక అయిన అమరావతి ప్రాంతీయ సదస్సులో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున భాగస్వాములై, అత్యధిక ఎంవోయూలకు కేరాఫ్‌గా నిలిచేలా విజయవంతం చేయాలన్నారు. వివరాలకు 91549 70454 (కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం/ఇన్వెస్టర్స్ డెస్క్) నంబరులో సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో ఎన్‌టీఆర్ జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, ఎనిమిది జిల్లాల పరిశ్రమలు, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.(సమాచార, పౌర సంబంధాల శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా ద్వారా జారీ)

# రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రల్లా వేగంగా ముందుకు సాగుతోంది.

- పట్టణ, గ్రామీణ ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది.
- రూ 1.22 కోట్లతో నిర్మించిన సీసీ రహదారులు ప్రారంభోత్సవ పనులకు శ్రీకారం.
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసాధి ...

**ఏలూరు/?నూజివీడు, సెప్టెంబరు 22:** నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో మంగళవారం రూ 1.22 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గ్రామ ప్రజలు మంత్రి కొలుసు పార్థసాధి ఘనస్వాగతం పలికారు. పేరుపేరున పలకరించి గ్రామ సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మంగళహారతులను ఇచ్చి మంత్రి కొలుసు పార్థసాధి నుదుటున మహిళలు కుంకుమ తిలకం దిద్దారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ పట్టణ, ?గ్రామీణ ప్రాంతాలు సమగ్ర అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని, మౌళిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. నియోజక వర్గంలో అన్ని ప్రాంతాలు సమగ్ర వికాసం, మౌలికవసతులు కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలు రవాణా, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన అంతర్గత రహదారులను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నామని అన్నారు.? పనుల్లో నాణ్యతా ప్రమాణాలు, నిధులు వినియోగంలో పారదర్శకత పాటిస్తూ ఎక్కడా రాజీలేకుంగా పనులు నిర్ణీత సమయంలోగా పూర్తి చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. పట్టణ, ?గ్రామ స్వరూపాలు మార్చే అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, దశలు వారీగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్తు, రహదారులు వంటి మౌళిక సదుపాయాలను మరింత విస్తృతం చేస్తామని అన్నారు. గత ఐదేళ్లు అభివృద్ధి సంక్షేమాన్ని పట్టించుకోలేని గొడ్డలి పార్టీ నాయకులు అబద్ధాలు అసత్యాలతో రౌడీలుగా, గుండాలుగా చలామణి అవుతున్నారని అన్నారు. అటువంటివారు రాజకీయాల్లో అవసరమా అంటూ ప్రశ్నించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో, నియోజకవర్గాల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచి పోయిందని, ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడం లోనూ అప్పటి ప్రభుత్వం అతి ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికలు సమయంలో అన్ని వర్గాలు ప్రజలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని, తరువాత వారి సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ప్రజలు మధ్య తిరిగి సమస్యలు పరిష్కరించలేని వారు ఇప్పుడు అబద్ధాలు, అసత్యాలు, విష ప్రచారాలతో రాజకీయ మనుగడ కోసం ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రజకు తీర్పుతో తిరస్కరించబడిన వారు ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి అహంకారంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకోవడం, అసత్య ప్రచారం చేయడం తప్ప ప్రజలకు చెప్పుకోదగ్గ పని వారి ఖాతాలో ఏమి లేదన్నారు. నూజివీడు అభివృద్ధి రథాన్ని ఎవరు అడ్డుకున్నా ఆగదని, ప్రజలు ఆశయాలే తమ ప్రధాన అజెండా అని, అభివృద్ధియే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా సమాచార శాఖ, ఏలూరు నుండి జారీచేయడమైనది.

# తుఫాను నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.

- జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ 08922-236947 ఏర్పాటు
- రాత్రి సమయాలలో ప్రయాణాలు చేయకపోవడం మేలు
- రెవెన్యూ, పోలీసు, వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలి
- పాఠశాలలకు సెలవులు, చిన్నారులు జాగ్రత్త మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు



**విజయనగరం, సెప్టెంబర్ 22:** బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడటంతో భారీ తుఫాను నేపథ్యంలో విజయనగరం జిల్లా ప్రజలంతా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించాలన్నారు. తీరం దాటి వెళ్లే వరకు మరో రెండు రోజులపాటు బుధ, గురువారాలలో కూడా భారీ నుంచి అతి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అందిస్తున్న వివరాల ప్రకారం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, ఎటువంటి మానవ, పశు ప్రాణ నష్టాలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. బుధవారం పాఠశాలలన్నిటికీ విద్యాశాఖ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సెలవులు ప్రకటించారని, ప్రభుత్వ పాఠశాలలతో పాటు, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు వారు విద్యాశాఖ అధికారుల సూచనలను పాటించాలని ఆదేశించారు. అలాగే ఇంటి వద్ద ఉన్న చిన్నారులు కాలవలు, వాగులు, ప్రాజెక్టులు వద్దకు వెళ్లకుండా పెద్దలు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులకు సూచించారు. వరద ప్రవాహాన్ని వీక్షించటానికి ఇష్టపడుతూ అనేక మంది పెద్దవాళ్ల సైతం పిల్లలను వెంటబెట్టు తీసుకువెళతారని సరదా విషయం ప్రాణాపాయం కాకూడదంటే తప్పనిసరిగా సురక్షితంగా ఉండటమే మేలని మంత్రి కొండపల్లి సూచించారు. ముఖ్యంగా విజయనగరం జిల్లాలో తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఒక ప్రత్యేకమైన టోల్ ఫ్రీ నెంబర్లు 08922-236947 అందుబాటులో ఉంచడం జరిగిందని అత్యవసర సమయాలలో ప్రజలు మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన అధికారులకు సమాచారం అందించాలన్నారు. అలాగే మత్స్యకారులు తుఫాను తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా వేటకు వెళ్ళవద్దని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. అలాగే రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద నీరు వంతెనలు లేని చోట రోడ్లపై నుండి కూడా ప్రవహిస్తుం దని, కనుక వాహనదారులంతా అప్రమత్తంగా ఆచితూచి వ్యవహరిస్తూ రాకపోకలు సాగించాలని, రాత్రి సమయాలలో ప్రయాణాలు వాయిదా వేసుకోవటం మేలని మంత్రి తెలిపారు. అధికారుల సూచనలతో ప్రమాదకరమైన రహదారులలో ప్రయాణాలు నిలుపుదల చేయడం జరిగిందని వాహనదారులు గమనించాలన్నారు. రెవిన్యూ, పోలీసు, విపత్తు నిర్వహణ శాఖలు వరద నివారణ, జాగ్రత్త చర్యలు తీసుకుంటారని, ముఖ్యంగా వైద్యశాఖ వరద ప్రవాహ కారణంగా ఎటువంటి అంటురోగాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. వాతావరణ హెచ్చరికలను, ప్రభుత్వ సూచనలను, అధికారుల మాటలను ప్రజలంతా తప్పనిసరిగా పాటించడం ద్వారా నష్టాలను నివారించవచ్చని, ప్రాణాలు కాపాడుకోవచ్చని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. జారీ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రివర్యులు కార్యాలయం

# వృద్ధురాలిపై చిత్రహింసలకు పాల్పడిన వారిపై కేసు నమోదు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 22 :** దెయ్యం వదిలించే పేరుతో వృద్ధురాలిపై చిత్రహింసలకు పాల్పడిన అమానుష సంఘటనకు సంబంధించి పాల్వంచ డీఎస్పీ సతీశ్‌కుమార్ స్పందించారు. ఈ ఘటనను సుమోటోగా తీసుకుని సంబంధించిన కారకులపై మంగళవారం కేసు నమోదు చేశారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని జింకలగూడెం గ్రామానికి చెందిన వృద్ధురాలు షేక్ షకీనాబిని చేతబడి నెపంతో అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తాళ్లతో కొడుతూ ఆమెను చెట్టు ఎక్కిస్తూ కింద మేకులు కొడుతున్న వీడియో సోషల్ మీడియాలో సోమవారం రావడం జరిగింది.



ఈ సంఘటనపై బూర్గంపహాడ్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సంఘటన జూలై నెలలో జరిగిందని, సదరు వృద్ధురాలు ఆరోగ్యం బాగాలేకపోవడంతో ఆమె బంధువులు ఇలా మూఢనమ్మకంతో తనని తాళ్లతో కొట్టడం, చెట్టు ఎక్కిస్తూ, చెట్టుకు మేకులు కొట్టడం జరిగిందని డీఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కారకులైన షేక్ మదర్, షేక్ ఫయాజ్, కరీముల్లా, మరికొంతమందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మూఢనమ్మకాలు, చేతబడి పేరుతో ఎవరినైనా హింసించినా, దుర్భాషలాడినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

# రొంటాల' ఆధ్వర్యంలో గణపతి ప్రత్యేక పూజలు



**తిమ్మాపూర్** వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగ ళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో గణనాథు నికి దేవంపల్లి ప్యాక్స్ చైర్మన్ రొం టాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య(మానకొం డూర్), ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి (ఊటూరు), గంగుల రాంరెడ్డి (గట్టుదుద్దెనపల్లి), డైరెక్టర్లు వరహాల చారి, బాల గోని మల్లయ్య, వెల్మరెడ్డి సత్యనారాయణ రెడ్డి, నల్లంగి అయిలయ్య, సంపత్, గోపు రాజు, కనకరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామ డుగు హరీష్, తోట శ్రీనివా స్, మాడ తిరుప తిరెడ్డి, కనకం అశోక్, దూలం వీరస్వామి, బి.సునిల్, గొల్లెన కొమురయ్య, బుర్ర చంద్రా కర్, నల్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# జీవగడియారం అంటే ఏమిటి ఇది సరిగ్గా పనిచేయకపోతే ఏమవుతుంది



మన శరీరంలో నిద్ర, మెళకువ సమయాలను మాత్రమే కాకుండా హార్మోన్ల విడుదల, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక స్థితి వంటి అనేక అంశాలను నియంత్రించే అంతర్గత జీవ గడియారం ఉంటుంది. మెదడులోని చిన్న భాగం వెలుతురు, చీకటి సమాచారాన్ని గుర్తించి శరీర రోజువారీ కార్యకలాపాలను ఒక క్రమంలో నడిపిస్తుంది. ఈ సహజ రిథమ్ క్రమం తప్పితే దాని ప్రభావం కేవలం నిద్రపైనే కాకుండా మెదడు పనితీరుపైనా పడుతుంది. నిద్ర వేళలు తరచూ మారడం, రాత్రివేళల్లో ఫోన్ చూడడం, రాత్రి షిఫ్టుల్లో పనిచేయడం, సుదీర్ఘ ప్రయాణాలు చేయడం వంటి కారణాలు శరీర జీవ గడియారాన్ని గాడి తప్పిస్తాయి.సరి గ్గా పనిచేయకపోతే..జీవ గడియారం సరిగ్గా పనిచేయకపోతే ముందుగా ఏకాగ్రత, జ్ఞాపకశక్తిపై ప్రభావం కనిపిస్తుంది. ఎంతసేపు నిద్రపోయినా మెదడుపై మబ్బులా అనిపించ డం, సాధారణంగా గుర్తుండే విషయాలను మర్చిపోవడం, పనిపై దృష్టి పెట్టలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. దీనితోపాటు చిరాకు, ఆందోళన, మానసికంగా ఉత్సాహం తగ్గడం వంటి మార్పులు కూడా కనిపిస్తాయి. శరీర జీవ గడియారం దెబ్బతినడం వల్ల భావో ద్వేగాలను నియంత్రించే మెదడు భాగాల పనితీ రుపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంగా నిద్రకు అంతరాయం కలిగితే భవిష్యత్తులో జ్ఞాపకశక్తి, మెదడు పనితీరు తగ్గే ప్రమాదం కూడా ఉంటుంది.. మెదడులోని చిన్న భాగం వెలుతురు, చీకటి సమాచారాన్ని గుర్తించి శరీర రోజువారీ కార్యకలాపాలను ఒక క్రమంలో నడిపిస్తుంది. ఈ సహజ రిథమ్ క్రమం తప్పితే దాని ప్రభావం కేవలం నిద్రపైనే కాకుండా మెదడు పనితీరుపైనా పడుతుంది. నిద్ర వేళలు తరచూ మారడం, రాత్రివేళల్లో ఫోన్ చూడడం, రాత్రి షిఫ్టుల్లో పనిచేయడం, సుదీర్ఘ ప్రయాణాలు చేయడం వంటి కారణాలు శరీర జీవ గడియారాన్ని గాడి తప్పిస్తాయి. అలవాటుగా పేర్కొంటున్నారు. వారాంతాల్లో కూడా ఎక్కువసేపు నిద్రపోయి సమయాన్ని మార్చకుండా ఒకే విధమైన షెడ్యూల్‌ను పాటించడం ఉపయోగకరంగా ఉంటుంది. నిద్రలేచిన తర్వాత కొద్దిసేపు సహజమైన సూర్యకాంతిలో ఉండడం శరీర గడియారానికి రోజును గుర్తించేందుకు సహాయపడుతుంది. రాత్రి సమయంలో కాంతిని తగ్గించడం, పడుకునే ముందు తెరలను చూడడం తగ్గించడ ం,పడుకునే ముందు తెరలను చూడడం తగ్గించడం, కెఫీన్‌ను రోజులో ముందుగానే తీసుకోవడం, భోజన సమయాలను సాధ్యమైన ంత వరకు ఒకే విధంగా ఉంచడం, బయట కొంత శారీరక చురుకుదనం ఉండేలా చూసుకోవడం వంటివిఎంతగానో ఉపయోగప డతాయి.మెద దులోని చిన్న భాగం వెలుతురు, చీకటి సమాచారాన్ని గుర్తించి శరీర రోజువారీ కార్యకలాపాలను ఒక క్రమంలో నడిపిస్తుంది. ఈ సహజ రిథమ్ క్రమం తప్పితే దాని ప్రభావం కేవలం నిద్రపైనే కాకుండా ఒకే సమయానికి నిద్ర లేవాలి..జీవ గడియారాన్ని సరిచేసుకోవడానికి ప్రతిరోజూ ఒకే సమయా నికి నిద్రలేవడం ముఖ్యమైన అలవాటుగా పేర్కొంటున్నారు. వారాంతాల్లో కూడా ఎక్కువ సేపు నిద్రపోయి సమయాన్ని మార్చకుండా ఒకే విధమైన షెడ్యూల్‌ను పాటించడం ఉపయోగ కరంగా ఉంటుంది. నిద్రలేచిన తర్వాత కొద్దిసేపు సహజమైన సూర్యకాంతిలో ఉండడం శరీర గడియారానికి రోజును గుర్తించేందుకు సహాయపడుతుంది. కారణాలు శరీర జీవ గడియారాన్ని గాడి తప్పిస్తాయి.అలవాటుగా పేర్కొంటున్నారు. వారాంతాల్లో కూడా ఎక్కువ సేపు నిద్రపోయి సమయాన్ని మార్చకుండా ఒకే విధమైన షెడ్యూల్‌ను పాటించడం ఉపయోగక రంగా ఉంటుంది. నిద్రలేచిన తర్వాత కొద్దిసేపు సహజమైన సూర్యకాంతిలో ఉండడం శరీర గడియారానికి రోజును గుర్తించేందుకు సహాయపడుతుంది. రాత్రి సమయంలో కాంతిని తగ్గించడం, పడుకునే ముందు తెరల ను చూడడం తగ్గించడం,పడుకునే ముందు తెరలను చూడడం తగ్గించడం, కెఫీన్‌ను రోజులో ముందుగానే తీసుకోవడం, దీర్ఘకాల ంగా నిద్రకు అంతరాయం కలిగితే భవిష్యత్తులో జ్ఞాపకశక్తి, మెదడు పనితీరు తగ్గే ప్రమాదం కూడా ఉంటుంది.. మెదడులోని చిన్న భాగం వెలుతురు, చీకటి సమాచారాన్ని గుర్తించి శరీర రోజువారీ కార్యకలాపాలను ఒక క్రమంలో నడిపిస్తుంది. ఈ సహజ రిథమ్ క్రమం తప్పితే దాని ప్రభావం కేవలం నిద్రపైనే కాకుండా మెదడు పనితీరుపైనా పడుతుంది. నిద్ర వేళలు తరచూ మారడం, రాత్రివేళల్లో ఫోన్ చూడడం, రాత్రి షిఫ్టుల్లో పనిచేయడం, సుదీర్ఘ ప్రయాణా లు చేయడం వంటి కారణాలు శరీర జీవ గడియారాన్ని గాడి తప్పిస్తాయి.అలవాటుగా పేర్కొంటున్నారు. వారాంతాల్లో కూడా ఎక్కువ సేపు నిద్రపోయి సమయాన్ని మార్చకుండా ఒకే విధమైన షెడ్యూల్‌ను పాటించడం ఉపయోగక రంగా ఉంటుంది. రాత్రి సమయంలో కాంతిని తగ్గించడం, పడుకునే ముందు తెరలను చూడ డం తగ్గించడం, కెఫీన్‌ను రోజులో ముందుగానే తీసుకోవడం, భోజన సమయాలను సాధ్యమై నంత వరకు ఒకే విధంగా ఉంచడం, బయట కొంత శారీరక చురుకుదనం ఉండేలా చూసు కోవడం వంటివిఎంతగానో ఉపయోగపడ తాయి. శరీర రోజువారీ కార్యకలాపాలను ఒక క్రమంలో నడిపిస్తుంది. ఈ సహజ రిథమ్ క్రమం తప్పితే దాని ప్రభావం కేవలం నిద్రపైనే కాకుండా మెదడు పనితీరుపైనా పడుతుంది. నిద్ర వేళలు తరచూ మారడం, రాత్రివేళల్లో ఫోన్ చూడడం, రాత్రి షిఫ్టుల్లో పనిచేయడం, మెగ్నిషియం క్రీములు వాడొచ్చా..కార్యకలాపా లను ఒక క్రమంలో నడిపిస్తుంది. ఈ సహజ రిథమ్ క్రమం తప్పితే దాని ప్రభావం కేవలం నిద్రపైనే కాకుండా మెదడు పనితీరుపైనా పడుతుంది. ఒక క్రమంలో నడిపిస్తుంది. ఈ సహజ రిథమ్ క్రమం తప్పితే దాని ప్రభావం కేవలం నిద్రపైనే కాకుండా ఒకే సమయానికి నిద్ర లేవాలి..జీవ గడియారాన్ని సరిచేసుకోవడానికి ప్రతిరోజూ ఒకే సమయా నికి నిద్రలేవడం ముఖ్యమైన అలవాటుగా పేర్కొంటున్నారు. వారాంతాల్లో కూడా ఎక్కువ సేపు నిద్రపోయి సమయాన్ని మార్చకుండా ఒకే విధమైన షెడ్యూల్‌ను పాటించడం ఉపయోగ కరంగా ఉంటుంది. నిద్ర వేళలు తరచూ మారడం, రాత్రివేళల్లో ఫోన్ చూడడం, రాత్రి షిఫ్టుల్లో పనిచేయడం, ప్రస్తుతం నిద్ర కోసం మెగ్నిషి యం కలిగిన పాదాల క్రీములు మార్కెట్లో అందుబాటులో ఉన్నప్పటికీ, జీవ గడియారాన్ని క్రమబద్ధం చేసుకోవడంపైనే దృష్టి సారించాలి. నిద్ర, మెళకువ సమయాలను క్రమంలోకి తీసుకురావడం,రీర గడియారానికి రోజును గుర్తించేందుకు సహాయపడుతుంది. కారణాలు శరీర జీవ గడియారాన్ని గాడి తప్పిస్తాయి.అలవాటుగా పేర్కొంటున్నారు. వారాంతాల్లో కూడా ఎక్కువ సేపు నిద్రపోయి సమయాన్ని మార్చకుండా ఒకే విధమైన షెడ్యూల్‌ను పాటించడం ఉపయోగక రంగా ఉంటుంది. వెలుతురు–చీకటి సహజ చక్రానికి అనుగుణంగా జీవించడం ద్వారా నిద్ర నాణ్యతను మెరుగుపరచుకోవచ్చు. ఈ మార్పు లు చేసినప్పటికీ ఏకాగ్రత తగ్గడం, మానసిక స్థితి సరిగా లేకపోవడం లేదా నిద్రపోయినా అలసట కొనసాగడం వంటి సమస్యలు ఉంటే వాటిని సాధారణ అలసటగా నిర్లక్ష్యం చేయకు ండా వైద్యులను సంప్రదించడం అవసరం. ఇలాంటి లక్షణాలు నిద్రకు సంబం ధించిన ఇతర సమస్యలకు సంకేతం అవుతా యని నిపుణులు చెబుతున్నారు.

# కూల్చివేతపై రాద్ధాంతం తగదు

- మహిళా భవనం నిర్మించే వరకు విశ్రమించం
- మన్నెంపల్లి మహిళా సంఘాల

సభ్యుల స్పష్టీకరణ



**తిమ్మాపూర్** మండలం మన్నెంపల్లి గ్రామంలో అధికారులు కూల్చివేసిన పాత గ్రామ పంచాయతీ భవనం స్థలంలో మహిళా భవనం నిర్మించే వరకు విశ్రమించబోమని గ్రామ మహిళా సంఘాల సభ్యులు స్పష్టం చేశారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడా రు.మహిళా భవనం నిర్మాణం విషయంలో కొం దరు రాజకీయ స్వార్థంతో వివాదాన్ని సృష్టిస్తు న్నారని వారు ఆరోపించారు. రాజకీయాలకు సంబంధం లేని మహిళా భవనం అంశంపై అనవసరంగా రాద్ధాంతం చేయడం తగదని పేర్కొన్నారు. రసమయి బాలకిషన్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే పాత గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్త భవనం నిర్మించాలని కోరామని మహిళలు తెలిపారు. అప్పట్లో నూతన గ్రామ పంచాయతీ భవనంతో పాటు మహిళా సంఘం (వీవో) భవనం కూడా నిర్మిస్తామని రసమయి బాలకిష న్ హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. మహిళా భవనం ఎక్కడ నిర్మిస్తారని తాము ప్రశ్నించగా, పాత గ్రామ పంచాయతీ భవనం ఉన్న స్థలం లోనే ఏర్పాటు చేస్తామని చెప్పినట్లు మహిళలు తెలిపారు. అయితే ఆ తర్వాత పాత భవనం ఉన్న స్థలంలో కాకుండా మరోచోట నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మించారని వారు చెప్పారు. మేడి అంజయ్య సర్పంచ్‌గా ఎన్నికైన అనంతరం పాత గ్రామ పంచాయతీ భవనం లోని వస్తు సామగ్రిని ఖాళీ చేయించి ఆ భవనా న్ని మహిళా సంఘానికి అప్పగించారని తెలిపా రు.పాత భవనాన్ని కూల్చివేసి అదే స్థలంలో మహిళా భవనం నిర్మించాలని జిల్లా ఉన్నతాధి కారులను కలిసి పలుమార్లు విజ్ఞప్తి చేశామని మహిళలు పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు జిల్లా అదనపు కలెక్టర్ మన్నెంపల్లి గ్రామానికి వచ్చి పరిశీలన కూడా జరిపారని తెలిపారు. అనంతరం అధికారులు పాత భవనం కూల్చివేతకు చర్యలు చేపట్టారని వివరించారు. ఇదంతా వాస్తవ పరిస్థితి కాగా, భవనం కూల్చివేతను రాజకీయ అంశంగా మార్చి కొందరు రాద్ధాంతం చేస్తున్నారని మహి ళా సంఘాల సభ్యులు విమర్శించారు. 35 నెల ల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఏం చేశారని ప్రశ్నిస్తున్న రసమయి బాలకిషన్.. తాను పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏం చేశారో చెప్పాలని మహిళలు డిమాండ్ చేశారు. 35 నెలల్లో 60 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని, మరి తాము అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు ఇవ్వలేకపోయారని వారు ప్రశ్నించారు. చిల్లర రాజకీయాలు చేస్తున్నది ఎవరో ఆత్మపరిశీలన చేసుకోవాలని రసమయి బాలకిషన్‌కు సూచించారు.అలాగే పాత భవన నిర్మాణానికి ఖర్చయిన రూ.5 లక్ష లు చెల్లిస్తేనే మహిళా భవన నిర్మాణానికి సహక రిస్తామని ప్రస్తుత సర్పంచ్ పొన్నం సునిత చెప్ప డం విడ్డూరంగా ఉందని మహిళలు విమర్శిం చారు.తమకు ఎవరిపైనా కక్షలు లేవని, రాజకీ యాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని మహిళా సంఘాల సభ్యులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఈ అంశంపై రాద్ధాంతం చేయకుం డా మహిళా భవన నిర్మాణానికి అన్ని వర్గాల వారు సహకరించాలని వారు కోరారు.సమయి బాలకిషన్‌కు సూచించారు. అలాగే పాత భవన నిర్మాణానికి ఖర్చయిన రూ.5 లక్షలు చెల్లిస్తేనే మహిళా భవన నిర్మాణానికి సహకరిస్తామని ప్రస్తుత సర్పంచ్ పొన్నం సునిత చెప్పడం విడ్డూ రంగా ఉందని మహిళలు విమర్శించారు. తమకు ఎవరిపైనా కక్షలు లేవని, రాజకీయా లతో తమకు ఎలాంటి సంబంధం లేదని మహి ళా సంఘాల సభ్యులు స్పష్టం చేశారు. ఇప్పట ికైనా ఈ అంశంపై రాద్ధాంతం చేయకుండా మహిళా భవన నిర్మాణానికి అన్ని వర్గాల వారు సహకరించాలని వారు కోరారు.

# ఎయిమ్స్ చిట్కా



ఆకలి కావట్లేదని, తిన్నది అరగట్లేదని వచ్చే రోగులకు మందు గోలీలు రాయకుండా కొన్ని పండ్లు, పప్పులు, ధాన్యాలు తినమని ఎయిమ్స్ వైద్యులు సూచిస్తున్నారట. గట్ హెల్త్‌ని పెంచే ఆహారం తింటే మాత్రలు మింగే అవసరమే లేదని, సమస్య మళ్లీ రాదని చెబుతున్నారు ఇంతకూ వాళ్లు ఏం తినమంటున్నారో తెలుసా? కివీ పండ్లు, యోగర్ట్, చియా గింజలు, పప్పు ధాన్యాలు,మందు గోలీలు రాయకుండా కొన్ని పండ్లు, పప్పులు, ధాన్యాలు తినమని ఎయిమ్స్ మందు గోలీలు రాయకుండా కొన్ని పండ్లు, పప్పులు, ధాన్యాలు తినమని ఎయిమ్స్ వైద్యులు సూచిస్తున్నారట.తింటే మాత్రలు మింగే అవసరమే లేదని, సమస్య మళ్లీ రాదని చెబుతున్నారుగట్ హెల్త్‌ని పెంచే ఆహారం తింటే మాత్రలు మింగే అవసరమే ఓట్స్ తినాలట! ఇవి తింటే పేగుల్లో మంచి బ్యాక్టీరి యా పెరుగుతుంది. వీటిలో ఉండే అధికపీచు వల్ల జీర్ణ వ్యవస్థ సాఫీగా పనిచేస్తుందని చెబుతున్నారు.

# రోజూ మధ్యాహ్నం వరకు నిద్రిస్తున్నారా అయితే జాగ్రత్త హెచ్చరిస్తున్న నిపుణులు



ఈ రోజుల్లో చాలామంది యువత రాత్రివేళల్లో ఎక్కువసేపు మేల్కొని ఉండడం, మధ్యాహ్నం వరకు నిద్రపోవడం, సాయంత్రం లేదా రాత్రి వ్యాయామం చేయడం వంటి జీవనశైలికి అలవాటు పడుతున్నారు. బయటకు చూస్తే ఇది సాధారణ అలవాటుగానే అనిపించినప్పటికీ, శరీరంలోని సహజ జీవ గడియారంపై దీని ప్రభావం పడుతుంది. నిద్ర, మెళకువ, హార్మోన్ల విడుదల, ఏకాగ్రత వంటి అనేక ప్రక్రియలను నియంత్రించే అంతర్గత గడియారం వెలుతురు, శారీరక చురుకుదనం, రోజువారీ అలవాట్ల ఆధారంగా పనిచేస్తుంది. నిద్ర, మెళకువ సమయాలు పదేపదే మారిపోతే ఈ గడియారం కూడా గాడి తప్పే అవకాశం ఉంటుంది.కార్యక లాపాలపై ప్రభావం..ప్రతిరోజూ మధ్యాహ్నం నిద్రలేచే అలవాటు ఉంటే శరీరం ఆ సమయా న్నే ఉదయంగా భావించే పరిస్థితి ఏర్పడుతు ంది. దీనివల్ల ఏకాగ్రతకు అనుకూలమైన సమయాలు మారిపోవడంతో చదువులు, పని, సమావేశాలు వంటి రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా రాత్రి ఆలస్యంగా వ్యాయామం చేయడం సమస్యను మరింత పెంచుతాయి. వ్యాయామం వల్ల శరీర ఉష్ణోగ్రత, చురుకుదనం పెరుగుతాయి. నిద్రకు కొద్ది గంటల ముందు తీవ్రమైన వ్యాయామం చేస్తే శరీరం వెంటనే విశ్రాంతి స్థితిలోకి వెళ్లలేదు. దీంతో నిద్ర ఆలస్యమై, మరుసటి రోజు మేల్కొనే సమయం కూడా వెనక్కి వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ చక్రం కొనసాగితే ఏకాగ్రత తగ్గడం, సంభాషణల సమయంలో దృష్టి నిలపలేకపోవడం, చదివిన విషయాన్ని సరిగ్గా గ్రహించలేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయి.రోజువారీ అలవాట్లను మార్చాలి.. ఈ పరిస్థితిని సరిచేసుకోవడానికి జీవ గడియా రానికి అనుగుణంగా రోజువారీ అలవాట్లను మార్చుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. నిద్రలేచిన తర్వాత మొదటి గంట లేదా రెండు గంటల్లో సహజమైన పగటి వెలుతురులో కొంత సమయం గడపడం శరీర గడియారాన్ని క్రమబద్ధం చేయడంలో సహాయపడుతుంది. వీలైనంత వరకు వ్యాయామాన్ని రోజులో ముందుగానే పూర్తి చేయడం, నిద్రకు కనీసం మూడు గంటల ముందు తీవ్రమైన వ్యాయామా న్ని ముగించడం మంచిది. రాత్రి సమయం దగ్గరపడే కొద్దీ కాంతిని తగ్గించడం, ఫోన్ వినియోగాన్ని తగ్గించడం, అధిక ఉద్దీపన కలిగించే కార్యకలాపాలకు దూరంగా ఉండడం కూడా నిద్రకు శరీరాన్ని సిద్ధం చేయడంలో సహాయపడతాయి. ఈ లక్షణాలు కనిపిస్తే.. సమయానికి నిద్రపోయే ప్రయత్నం చేసినప్పటి కీ ఏకాగ్రత లోపించడం, మానసిక స్థితి తగ్గడం లేదా నిరంతరం అలసటగా అనిపించడం కొనసాగితే దాన్ని సాధారణ జీవనశైలిలో భాగంగా నిర్లక్ష్యం చేయకూడదు. శరీర గడియారం సరిగా పనిచేయకపోవడం కూడా ఇందుకు ఒక కారణం అవుతుంది. ముఖ్యంగా యువతలో నిద్ర, వ్యాయామం, పగటి వెలుతురు వంటి అంశాలకు సరైన సమయాన్ని కేటాయించడం మెదడు పనితీరుకు ఉపయోగప డుతుంది. పగలు--రాత్రి సహజ క్రమానికి శరీర గడియారాన్ని అనుసంధానం చేయడం ఏకాగ్రత, మానసిక ఆరోగ్యం, దీర్ఘకాలిక మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం లో కీలకం గా మారతాయని నిపుణులు చెబుతున్నారు.

# యాంజియోగ్రామ్ పరీక్ష అంటే ఏమిటి దీని వల్ల గుండె సమస్యలు ఎలా తెలుస్తాయి



గుండెకు సంబంధించిన సమస్యలను గుర్తించేం దుకు యాంజియోగ్రామ్ కీలకమైన పరీక్ష. అయితే యాంజియోగ్రామ్‌లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన రక్తనాళాల్లో ఎలాంటి పెద్ద అడ్డంకులు కనిపించలేదని తేలినంత మాత్రాన గుండెకు సంబంధించిన అన్ని సమస్యలు లేవని భావించకూడదు. ముఖ్యంగా మహిళల్లో ఛాతిలో అసౌకర్యం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కారణం తెలియని అలసట వంటి లక్షణాలు ఉన్నప్పటికీ యాంజి యోగ్రామ్ సాధారణంగా ఉండే సందర్భాలు కనిపిస్తాయి. దీనికి కారణం ప్రధాన రక్తనా ళాల్లో కాకుండా గుండెలోని చిన్న రక్తనాళాల్లో సమస్యలు ఉండే అవకాశం ఉంది.గుండెకు రక్త ప్రసరణ తగ్గితే..గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే ప్రధాన రక్తనాళాలను పెద్ద రహదారులతో పోలిస్తే, వాటి నుంచి విడిపోయే చిన్న రక్తనాళా లు చిన్న దారుల్లాంటివి. యాంజియోగ్రామ్ ప్రధాన రక్తనాళాల్లోని అడ్డంకులను స్పష్టంగా చూపిస్తుంది. అయితే గుండెకు ఎక్కువ ఆక్సిజన్ అవసరమైన సమయంలో ఈ చిన్న రక్తనాళాలు తగినంతగా విస్తరించవు. కొన్నిసార్లు రక్తనాళా లు తాత్కాలికంగా సంకోచించడం వల్ల కూడా గుండెకు రక్తప్రసరణ తగ్గుతుంది. దీనిని సూక్ష్మ రక్తనాళాల పనితీరులో లోపంగా పేర్కొంటారు. ప్రధాన రక్తనాళాల్లో పెద్ద అడ్డంకులు లేకపో యినా గుండెకు రక్తప్రసరణ సరిగా జరగని పరిస్థితిని ఐనోకాగా పిలుస్తారు. ఈ సమస్య మహిళల్లో ఎక్కువగా కనిపించే అవకాశం ఉంది.లక్షణాలు ఎలా ఉంటాయి..మహిళల్లో గుండె సమస్యల లక్షణాలు ప్రతిసారీ ఛాతినొప్పి రూపంలోనే కనిపించవు. నడిచేటప్పుడు లేదా మెట్లు ఎక్కేటప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అసాధారణమైన అలసట, ఛాతిలో ఒత్తిడి, వీపు, భుజం, దవడ లేదా పై పొత్తికడు పులో అసౌకర్యం, వికారం, తల తిరగడం, గతంతో పోలిస్తే శారీరక సామర్థ్యం తగ్గడం వంటి లక్షణాలు కూడా కనిపించే వీలు ఉంది. వీటిని చాలాసార్లు ఎసిడిటీ, ఒత్తిడి, నిద్రలేమి, రుతువిరతి లేదా రోజువారీ పనుల వల్ల కలిగే అలసటగా భావించే అవకాశం ఉంది. అయితే ఇలాంటి లక్షణాలు పదేపదే వస్తుంటే లేదా సాధారణ పనులపై ప్రభావం చూపుతుంటే వైద్యులను సంప్రదించడం అవసరం. ఈ సమస్యలు ఉంటే..యాంజియోగ్రామ్ సాధారణ ంగా ఉన్నప్పటికీ గుండెకు సంబంధించిన ప్రమాదాలు పూర్తిగా తొలగిపోయినట్లు కాదు. అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం, పొగతాగడం, కుటుంబంలో చిన్న వయసులోనే గుండెజబ్బుల చరిత్ర వంటి అంశాలు గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. మహిళల్లో వయసు పెరుగుతున్న కొద్దీ, ముఖ్యంగా మెనోపాజ్ దశకు చేరుకున్న తర్వాత కొన్ని ప్రమాద కారకాలు మరింత ప్రాధాన్యం సంతరించుకుంటాయి. యాంజియో గ్రామ్ తర్వాత కూడా లక్షణాలు కొనసాగితే చిన్న రక్తనాళాల పనితీరు, రక్తనాళాల సంకో చం వంటి ఇతర కారణాలను వైద్యులు పరిశీలి స్తారు. అవసరాన్ని బట్టి ప్రత్యేక పరీక్షలు చేయిం చి సరైన కారణాన్ని గుర్తించి చికిత్స అంది ంచవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# కిడ్నీ కాపాడుకో జీవితాన్ని నిలబెట్టుకో



కిడ్నీ రోగ పీడితులు లేని ఊళ్లు లేవు. ముదిరితే కానీ బయటపడకపోవడం, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించ డం, అవగాహన లోపం వల్ల కిడ్నీ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కిడ్నీ సమస్యల వల్ల ఇతర రోగాలూ వస్తున్నాయి. కొందరిలో కిడ్నీ వ్యాధి ముదిరి డయాలసిస్ లేదా ట్రాన్స్‌ప్లాంట్ చేయాల్సి వస్తోంది. సమస్య ను గుర్తించకపోతే ఇతర ప్రధాన అవయవాలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుంది.కిడ్నీ సమస్యలు ప్రధానంగా 2రకాలుమన శరీరంలో జరిగే జీవ క్రియల్లో ఏర్పడ్డ మలినాలన్నీ చేరిన రక్తాన్ని వడకట్టి వేరు చేసే యంత్రాలు కిడ్నీలు. ఇవి విరామం లేకుండా పని చేస్తూనే ఉంటా యి. కిడ్నీలు రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు రక్తపోటును నియంత్రిస్తాయి. ఖనిజ లవణాల సమతుల్యతను కాపాడతాయి. ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. కిడ్నీల పనితీరు మందగిస్తే ఈ విధుల న్నీ నెమ్మదిస్తాయి. ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. కాబట్టి కిడ్నీల ఆరోగ్యాన్ని కనిపెట్టుకు ంటూ, కాపాడుకుంటూ ఉండాలి. సాధారణం గా కిడ్నీలకు వచ్చే వ్యాధులను రెండు వర్గాలుగా విభజిస్తారు.ఆరోగ్య పరీక్షలు బుక్ చేయండి క్రానిక్ కిడ్నీ డిసీజ్‌దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులు చాలా నెమ్మదిగా ప్రభావం చూపుతా యి. సమస్య కనీసం మూడు నెలలు దాటితే దానిని దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి లేదా క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) అంటారు. ఈ దీర్ఘకాలిక మూత్ర పిండ సమస్యలు నెమ్మదిగా ప్రభావం చూపించడం వల్ల వ్యాధి చివరి దశకు చేరినప్పుడు లక్షణాలు బయటపడతాయి. అప్పటికే జరగరాని నష్టం జరిగిపోతుంది. అందుకే ఈ సీకేడీని 'నిశబ్ద వ్యాధి' అని కూడా అంటారు. దీర్ఘకాలిక కిడ్నీ సమస్యల వల్ల గుండె, మెదడు, పేగులు, రక్తం, ఎముకలు ప్రభావితమవుతాయి.ఎక్యూట్ కిడ్నీ డిసీజస్.. ఆరోగ్యంగా ఉన్న మనిషిలో అకస్మాత్తుగా లేదా అతి తక్కువ సమయంలోనే కిడ్నీ వ్యాధి బారిన పడుతుంది. ఉదాహరణకు కిడ్నీ ఇన్‌ఫెక్షన్, బీపీ తగ్గితే కిడ్నీకి రక్త సరఫరా తగ్గిపోవడం మొదలై నవి. ఇలాంటి సమస్యలను ఎక్యూట్ ట్యుబులర్ నెక్రోసిస్ (ఏటీఎన్) అంటారు. కొన్ని రకాల మందుల వల్ల కిడ్నీ పనితీరు తగ్గిపోతుంది.

# డెంగ్యూ లక్షణాలుంటేనే చికిత్స



డెంగ్యూ జ్వర బాధితులు పెరుగుతున్నారు. వీళ్లలో పిల్లలే అధికంగా ఉన్నారు. ఇది దోమకా టు వల్ల వచ్చే వైరల్ ఇన్‌ఫెక్షన్. డెంగ్యూ కలిగించే వైరస్‌ని వ్యాప్తి చేసే దోమలు రాత్రి కన్నా పగటి వేళల్లో ఎక్కువగా కుడతాయి. డెంగ్యూ వైరస్ సోకితే మూడు నుంచి అయిదు రోజులు జ్వరం ఉంటుంది. కానీ, డెంగ్యూ లక్షణాలు వెంటనే బయటపడవు. జ్వరం తగ్గిన తర్వాత ఇబ్బందులుంటాయి. పొట్టనొప్పి, వాంతులు, ప్లేట్‌లెట్స్ తగ్గడం, తెల్ల రక్తకణాల తగ్గుదల, నీరసం, బీపీ తగ్గుదల, ముక్కు కారడం వంటి సమస్యలుంటాయి
డెంగ్యూ నిర్ధారణ కాగానే పేరెంట్స్ భయపడతా రు. పిల్లల్ని హాస్పిటల్‌లో చేర్చాలా? అని అడుగుతారు. డెంగ్యూ సోకినవాళ్లలో తీవ్రత మూడు రకాలుగా ఉంటుంది. వైరస్ వల్ల డెంగ్యూ జ్వరం మాత్రమే ఉంటుంది. కొందరి లో జ్వరంతోపాటు డెంగ్యూ లక్షణాలు బయట పడతాయి. కొద్దిమందిలో డెంగ్యూ లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. డెంగ్యూ లక్షణాలు బయట పడితేనే హాస్పిటల్‌లో చేర్చాలి. తీవ్రమై న కడుపు నొప్పి, వాంతులు, నీరసం, తక్కువగా తినడం, మూత్రం సరిగా పోకపోవడం, ఎక్కువ సమయం నిద్ర పోవడం, చేతులు చల్లబడటం వంటి సమస్యలు ఉంటే హాస్పిటల్‌లో చికిత్స చేయించాలి. డెంగ్యూ తీవ్రంగా ఉంటే ఐసీయూ లో చికిత్స అవసరం ఉంటుంది. ఏడాదిలోపు పిల్లల్లో డెంగ్యూ లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. వాళ్లకు డెంగ్యూ సోకిందని తెలియగానే హాస్పిటల్‌లో చేర్పించాలి.
యాంటీ బయాటిక్స్‌తో డెంగ్యూని తగ్గించలేము. సెకండరీ ఇన్‌ఫెక్షన్లు ఉంటే యాంటీ బయాట ిక్స్ ఇస్తారు. లక్షణాలను బట్టి మందులు, ఫ్లూయి డ్స్ ఇస్తారు. డెంగ్యూ వచ్చిన వాళ్లందరికీ ప్లేట్ లెట్స్ ఎక్కించాల్సిన అవసరం లేదు. ప్లేట్‌లెట్స్ ని మందులతో పెంచలేము.ప్లేట్స్‌లెట్స్ ఎక్కిం చాల్సిన అవసరం ఉన్న స్థితిని వైద్యులే నిర్ణయి ంచి చికిత్స చేస్తారు. డెంగ్యూ ఇంట్లో ఇకరికి వస్తే వారి నుంచి మరొకరికి వస్తుందనుకుం టారు. అదంతా ఒక అపోహ. కేవలం దోమకా టు ద్వారానే సోకుతుంది. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటే ఈ సీజన్‌లో డెంగ్యూ బారినపడకుండా పిల్లల్ని కాపాడుకోవచ్చు.

# స్వర్ణం సొంతమాయె



## ఫైనల్లో శ్రీలంకపై భారత్ ఘన విజయం

### ఆసియా క్రీడల మహిళల క్రికెట్

నాగోయ (జపాన్) : ఆసియా క్రీడల్లో భారత మహిళలు తొలి స్వర్ణం సాధించారు. టీ20 ఫార్మాట్‌లో జరిగిన టోర్నమెంట్‌లో తిరుగులేని విజేతగా నిలిచారు. మంగళవారం జరిగిన ఫైనల్లో శ్రీలంకపై భారత్ 147 పరుగుల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. భారత్ తొలుత 20 ఓవర్లలో 3 వికెట్లకు 216 పరుగులు చేయగా, ఛేదనలో శ్రీలంక 15.4 ఓవర్లలో 69 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆసియా క్రీడల్లో పసిడి పతకం టీమ్ ఇండియా అమ్మాయిల సొంతమైంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు టాప్ ఆర్డర్ భారీ స్కోరు అందించింది. ఓపెనర్లు స్మృతీ మంధాన (79, 45 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సులు), షెఫాలీ వర్మ (48, 29 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు), రిచా ఘోష్ (49 నాటౌట్, 22 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. మంధాన ఏడు సిక్సర్లు, ఐదు ఫోర్లతో అర్ధ సెంచరీ బాదింది. షెఫాలీ వర్మ తనదైన శైలిలో మూడేసి సిక్సులు, ఫోర్లతో దండెత్తింది. రిచా ఘోష్ డెత్ ఓవర్లలో అదిరే ముగింపు అందించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (19, 17 బంతుల్లో 3 ఫోర్లు) నిరాశపరిచింది. భారీ ఛేదనలో శ్రీలంక అమ్మాయిలు చతికిల పడ్డారు. భారత బౌలర్లు దీప్తి శర్మ (3/6), షెఫాలీ వర్మ (2/3), శ్రేయాంక పాటిల్ (2/9), శ్రీ చరణి (2/13) వికెట్ల వేటలో విజృంభించారు. దీంతో 15.4 ఓవర్లలోనే శ్రీలంక మహిళలు 69 పరుగులకు ఆలౌటయ్యారు. కెప్టెన్ చమరి ఆటపట్టు (29, 21 బంతుల్లో 5 ఫోర్లు) మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ చెప్పుకోదగిన ప్రదర్శన కనబరచలేదు. 147 పరుగులతో భారీ విజయం సాధించిన భారత్ స్వర్ణం సొంతం చేసుకోగా.. శ్రీలంక రజత పతకంతో సరిపెట్టుకుంది.

**బ్యాడ్మింటన్‌లో పతకం ఖాయం** బ్యాడ్మింటన్‌లో భారత పురుషుల జట్టు పతకం ఖాయం చేసింది. మంగళవారం జరిగిన మెన్స్ టీమ్ ఈవెంట్ క్వార్టర్‌ఫైనల్లో ఆతిథ్య జపాన్‌పై 3-0తో భారత్ ఘన విజయం సాధించింది. జపాన్‌పై విజయంతో ఆసియా క్రీడల్లో 40 ఏండ్ల తర్వాత మెన్స్ జట్టు బ్యాడ్మింటన్‌లో పతకం అందుకోనుంది. తొలి సింగిల్స్‌లో లక్ష్యసేన్ 11-21, 21-5, 21-19తో కొడాయ్ నరొకపై గెలుపొంది అదిరే ఆరంభం అందించాడు. డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ 21-18, 24-22తో హోకి, యుగోలపై గెలుపొందారు. రెండో సింగిల్స్‌లో ఆయుష్ శెట్టి 21-10, 21-19తో కొకిపై ఖతర్నాక్ విజయం సాధించాడు. నేడు సెమీఫైనల్లో అగ్ర జట్టు చైనాతో భారత్ తలపడనుంది.

# గట్టెక్కిన అయ్యర్‌సేన!



## • జపాన్‌పై 2 పరుగులతో గెలుపు

**శానో (జపాన్) :** పసికూన జపాన్‌పై అగ్రజట్టు భారత్ కష్టంగా గట్టెక్కింది. ఐదు ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో భారత్ తొలుత 32/4 పరుగులు చేసింది. బ్యాటింగ్‌కు కష్టమైన పిచ్‌పై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (16, 12 బంతుల్లో 1 ఫోర్), సంజు శాంసన్ (9, 7 బంతుల్లో 1 ఫోర్) రాణించారు. అభిషేక్ శర్మ (0), ఇషాన్ కిషన్ (3), తిలక్ వర్మ (1 నాటౌట్), శివం దూబె (0 నాటౌట్) నిరాశపరిచారు. 30 బంతుల భారత ఇన్నింగ్స్‌లో కేవలం రెండు బౌండరీలు మాత్రమే రాగా.. ఒక్క సిక్సర్ కూడా కొట్టలేదు. ఊరించే ఛేదనలో జపాన్ అద్భుతానికి చేరువైంది. 5 ఓవర్లలో 3 వికెట్లకు 30 పరుగులు చేసింది. వాషింగ్టన్ సుందర్ (2/13) రెండు వికెట్లు పడగొట్టినా.. జపాన్ బ్యాటర్లు లక్ష్యం దిశగా సాగారు. ఓపెనర్ ఫ్లెమింగ్ (12, 12 బంతుల్లో 1 ఫోర్), బెంజమిన్ (9 నాటౌట్, 8 బంతుల్లో), ఇబ్రహీం (4, 3 బంతుల్లో ఓ ఫోర్) పరుగుల వేట సాగించారు. ఆఖరు ఓవర్లలో జపాన్‌కు 9 పరుగులు అవసరం కాగా.. భారత్ ఐదు పరుగులే ఇచ్చి ఊపిరీ పీల్చుకుంది. ఆసియా క్రీడల ముంగిట ఆతిథ్య జపాన్, భారత్ ఏకైక టీ20 మ్యాచ్‌లో గెలుపొందిన అయ్యర్‌సేన సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఆసియా క్రీడల క్రికెట్‌లో భారత్ నేరుగా క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకోగా.. ప్రత్యర్థి ఇంకా ఖరారు కాలేదు.



## చాంపియన్ నజాముద్దీన్

హైదరాబాద్ : తెలంగాణ షో జంపింగ్ పోటీల్లో 11 ఏండ్ల యువ రైడర్ మిర్ నజాముద్దీన్ చాంపియన్‌గా నిలిచాడు. కండ్లుచెదిరే నైపుణ్యాలను నిలకడగా ప్రదర్శించిన నజాముద్దీన్.. 105-110సెమీ షో జంపింగ్ (అండర్-14)లో రికొట్ట హార్స్‌తో అదరగొట్టాడు. ఇదే విభాగంలో సూర్యరామ్ వర్మ, ఐజా మిర్‌లు టాప్-3లో నిలిచారు. 60సెమీ షో జంపింగ్ అండర్-14, ఓపెన్ విభాగంలో సైతం మిర్ నజాముద్దీన్ ఆజామ్ విజేతగా నిలిచాడు.

## ముగిసిన తెలంగాణ షో జంపింగ్

హైదరాబాద్ : 10 రోజులు, 120 పతక ఈవెంట్లు, 450 రైడర్లు పోటీపడిన ఈఎఫ్ఐ జాతీయ క్వాలిఫయర్, తెలంగాణ షో జంపిన్ చాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి. వయో విభాగాలు సహా ఓపెన్ కేటగిరీల్లో షో జంపింగ్‌లో పతక ప్రదర్శన కనబరిచిన రైడర్లను నాసర్ పోలో, ఈక్వెస్ట్రియన్ అకాడమీ ప్రతినిధులు అభినందించారు. విజేతలకు ఎన్ఏఎస్ఆర్ ఎడ్యుకేషన్ సోసైటీ నవాబ్ మీర్ కుతుబుద్దీన్ ఖాన్ బహుమతులు ప్రదానం చేశారు.





## రిటైర్మెంట్ ప్రకటించిన ఫాస్ట్ బౌలర్

హైదరాబాద్ : ఇంగ్లండ్ పేసర్ మార్క్ వుడ్ (36) అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. వరుస గాయాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే, ఫ్రాంచైజీ లీగుల్లో మాత్రం కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లండ్ తరఫున అన్ని ఫార్మాట్లలో కలిపి 146 మ్యాచ్‌లలో 253 వికెట్లు తీసిన మార్క్ వుడ్, 38 టెస్టుల్లో 119 వికెట్లు సాధించారు. 2015 యాషెస్, 2019 వన్డే వరల్డ్ కప్, 2022 టీ20 వరల్డ్ కప్ గెలిచిన జట్లలో ఆయన సభ్యుడిగా ఉన్నారు



## ఓసీఏ అబ్జర్వర్‌గా రవికాంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆట ప్రతినిధి:** జపాన్‌లో జరుగుతున్న 20వ ఆసియా క్రీడల్లో ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) అబ్జర్వర్‌గా తెలంగాణ స్పోర్ట్స్ కమిటీ సభ్యుడు, అర్జున అవార్డు గ్రహీత వి. రవికాంత్ రెడ్డి నియమితులయ్యారు. భారత క్రీడారంగానికి ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా ఓసీఏ ఈ కీలక బాధ్యతలు అప్పగించింది.

## క్రికెట్‌కు వుడ్ వీడ్కోలు

లండన్: ఇంగ్లండ్ పేసర్ మార్క్ వుడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఇంగ్లండ్ గెలిచిన రెండు ప్రపంచకప్ (2019 వన్డే, 2022 టీ20) లలో సభ్యుడిగా ఉన్న అతడు.. 11 ఏండ్ల కెరీర్‌లో 38 టెస్టులు, 70 వన్డేలు, 38 టీ20ల్లో ఇంగ్లిష్ జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. 2015లో అరంగేట్రం చేసిన ఈ బౌలర్.. టెస్టుల్లో 119, వన్డేల్లో 80, టీ20ల్లో 54 వికెట్లు పడగొట్టాడు.






## అక్టోబర్ 1న ఐఎల్‌టీ20 వేలం..

ఇంటర్నేషనల్ టీ20 లీగ్ వేలానికి సమయం దగ్గరపడింది. అక్టోబర్ 1వ తేదీన దుబాయ్‌లో ఆక్షన్ జరుగనుంది. ఐసీసీ అకాడమీ ఇండోర్ ఫెసిలిటీలో నిర్వహించనున్న వేలంలో 20 దేశాలకు చెందిన ఆటగాళ్లు పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే.. ఈసారి ఎనిమిది వందలకు పైగా క్రికెటర్లు రిజిష్టరవ్వగా.. వడబోత అనంతరం రెండొందల మంది మాత్రమే వేలంలో నిలిచారని నిర్వాహకులు వెల్లడించారు.దుబాయ్ వేదికగా ఐఎల్‌టీ20 వేలం జరుగుంది. అక్టోబర్ 1వ తేదీన అక్కడి ఐసీసీ అకాడమీ ఇండోర్ ఫెసిలిటీలో ఆక్షన్ ఉండనుంది. వేలానికి మరో తొమ్మిది రోజులే ఉండడంతో.. ప్రతి ఫ్రాంచైజీ వద్ద ఎంత డబ్బుంది? ఎంత మంది క్రికెటర్లు వేలంలో ఉన్నారు? ఎన్ని స్లాట్లు ఖాళీగా ఉన్నాయి? అనేవి కీలకంగా మారాయి. ఈసారి ప్రతి ఫ్రాంచైజీ 13 లక్షల అమెరికన్ డాలర్లు(భారతీయ కరెన్సీలో రూ.12.42 కోట్లు) ఖర్చు చేయనుంది. అయితే.. రిటెన్షన్‌కు దాదాపు రూర.6 కోట్లు పోగా.. మిగతా ఆరు కోట్లలో అవసరమై ఆటగాళ్లను కొనేందుకు సిద్ధమవుతున్నాయి ఫ్రాంచైజీలు.

# బ్లడ్ బ్యాంక్‌ను నిస్వార్థంగా నడిపిస్తున్నా

**రక్తాన్ని అమ్ముకుంటున్నాడు అనే ఆరోపణలపై చిరంజీవి ఘాటు స్పందన**



తన సినీ ప్రస్థానంలో 48 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 'మెగా యూత్ ఫోర్స్ ఫ్యాన్స్ మీట్'లో మెగాస్టార్ చిరంజీవి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా, తనపై, చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌పై గత కొంతకాలంగా ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దుష్ప్రచారాలు, నిందలపై ఆయన అత్యంత తీవ్రస్థాయిలో స్పందించారు. దశాబ్దాలుగా ఎంతో పవిత్రంగా, నిస్వార్థంగా నడిపిస్తున్న బ్లడ్ బ్యాంక్‌లో రక్తాన్ని అమ్ముకుంటున్నారంటూ కొంతమంది చేస్తున్న దారుణమైన ఆరోపణలు పూర్తిగా మూర్ఖత్వంతో కూడుకున్నవని ఆయన కొట్టిపారేశారు.

సినిమాల్లో తాను తీసుకునే భారీ పారితోషికంతో సమానమైన మొత్తాన్ని రక్తం విక్రయించడం ద్వారా సంపాదించాలంటే.. అసలు ఎన్ని కోట్ల రక్తం ప్యాకెట్లను విక్రయించాల్సి ఉంటుందో విమర్శలు చేసేవారికి కనీస ఆలోచన ఉందా? అని చిరంజీవి ఘాటుగా ప్రశ్నించారు. ఎవరి వద్ద నుంచి ఎలాంటి డొనేషన్లు స్వీకరించకుండా, కేవలం తన సొంత కష్టార్జితంతోనే ఈ సేవా సంస్థను స్థాపించి నడుపుతున్నానని స్పష్టం చేశారు. రక్తదానం అనే పవిత్ర ప్రక్రియ ద్వారా వేలాది మంది ప్రాణాలను కాపాడుతున్న వేళ, ఇటువంటి పనికిమాలిన వ్యాఖ్యలను తాను ఎప్పుడూ ప్రాధాన్యం ఇవ్వనని, ధర్మమే తనను కాపాడుతుందని వ్యాఖ్యానించారు.

# సినీ ప్రయాణంలో 48 ఏళ్లు పూర్తి..

**'శివశంకర వర ప్రసాద్' నుంచి 'చిరంజీవి' వరకు అపూర్వ ప్రయాణంపై మెగాస్టార్ భావోద్వేగం**






తన జీవితంలో అతిపెద్ద విజయమని వ్యాఖ్య తెలుగు చలనచిత్ర పరిశ్రమలోకి ఒక సామాన్యుడిగా అడుగుపెట్టి, ఎన్నో విజయాలను సొంతం చేసుకుని మెగాస్టార్ గా అవతరించిన చిరంజీవి... తన సినీ ప్రయాణంలో 48 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా అత్యంత భావోద్వేగపూరిత పోస్ట్‌ను పంచుకున్నారు. 1978 సెప్టెంబర్ 22న తాను నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' వెండితెరపై విడుదలైన రోజే తన జీవితంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైందని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ రోజున కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే తన అసలు పేరును 'చిరంజీవి'గా మార్చుకున్నానని, నేడు అదే పేరు తనకు కోట్లాది మంది అభిమానుల గుండెల్లో శాశ్వత గుర్తింపుగా మిగిలిపోయిందని ఆనందం వ్యక్తం చేశారు.

సుదీర్ఘమైన ఈ 48 ఏళ్ల పయనంలో ఎన్నో రకాల పాత్రలను పోషించానని, లెక్కలేనన్ని అపూర్వ విజయాలు, గౌరవాలు, జాతీయ అంతర్జాతీయ అవార్డులను అందుకున్నానని చిరంజీవి పేర్కొన్నారు. తనకు నటుడిగా అవకాశాలు ఇచ్చిన నిర్మాతలు, తనలోని సరికొత్త నటనను ఆవిష్కరించిన దర్శకులు, అహర్నిశలు శ్రమించిన సాంకేతిక నిపుణులు, తోటి నటీనటులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇవన్నీ ఒకెత్తయితే తనపై కోట్లాది మంది అభిమానులు చూపిస్తున్న నిరంతర ప్రేమాభిమానాలే తన జీవితంలో అతిపెద్ద విజయమని, అభిమానులను తన సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ శిరస్సు వంచి ధన్యవాదాలు అర్పిస్తున్నానని వెల్లడించారు. కాగా, చిరు నటించిన మొదటి సినిమా 'పునాది రాళ్లు' అయినప్పటికీ, 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదలైంది. ప్రస్తుతం ఆయన 'కాకా', 'విశ్వంభర' వంటి భారీ ప్రాజెక్టులతో వరుస సినిమాలతో బిజీగా కొనసాగుతున్నారు.

# మహావీర్ కర్ణగా రాఘవ లారెన్స్..

## అంచనాలు పెంచుతున్న ఫస్ట్ లుక్!




ప్రముఖ నటుడు రాఘవ లారెన్స్, దర్శకుడు రమేశ్ వర్మ కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'మహావీర్ కర్ణ' నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఇందులో కర్ణుడి పాత్రలో రాఘవ లారెన్స్ లుక్‌ను అభిమానులతో పంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ మూవీస్ తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఈ పోస్టర్‌ను విడుదల చేయడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. పెన్ మూవీస్ అధినేత జయంతిలాల్ గడ, ఆర్‌వి స్టూడియోస్ మరియు శ్రీ నీలాద్రి ప్రొడక్షన్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. సుమారు రూ.150 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాఘవ లారెన్స్ తన కెరీర్‌లో మొదటిసారిగా ఒక పౌరాణిక పాత్రను పోషిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సినిమాను ప్రేక్షకులకు ఒక గొప్ప విజువల్ ఫీస్ట్‌గా అందించాలనే లక్ష్యంతో మేకర్స్ పని చేస్తున్నారని సమాచారం. ఇందుకోసం భారీ సెట్లు, ఆనాటి కాలాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక డిజైన్లు, కళ్లు చెదిరే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అత్యాధునిక విఎఫ్‌ఎక్స్ హంగులతో కర్ణుడి ప్రపంచాన్ని అపూర్వమైన రీతిలో తెరపై ఆవిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. గంభీరమైన రాజ్యాలు, పురాతన యుద్ధ క్షేత్రాలు, ఉత్కంఠభరితమైన పోరాట సన్నివేశాలతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలని దర్శకుడు రమేశ్ వర్మ భావిస్తున్నారు. గౌరవం, విధి, విశ్వాసం, త్యాగాలకు ప్రతీకగా నిలిచే కర్ణుడి పాత్రలో లారెన్స్ ఎలా ఉంటారన్నది ఆసక్తికరం. సినిమాలోని ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే ఒక్కొక్కటిగా వెల్లడిస్తామని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

# రష్మిక అంకితభావం అద్భుతం..

**: 'మైసా' డైరెక్టర్ రవీంద్ర పుల్లే**




రష్మిక మందన్న ప్రధాన పాత్రలో తాను దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మైసా' గురించి, ఆమెతో తనకున్న అనుబంధం గురించి దర్శకుడు రవీంద్ర పుల్లే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, రష్మికతో కలిసి పనిచేయడం ఒక స్ఫూర్తిదాయకమైన, మర్చిపోలేని అనుభూతి అని ఆయన అన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఒక సుదీర్ఘమైన, ఎమోషనల్ పోస్ట్ చేశారు. "కొన్ని పుట్టినరోజులు కేవలం శుభాకాంక్షల వల్ల ప్రత్యేకంగా నిలుస్తాయి. కానీ ఈ పుట్టినరోజు మాత్రం ఆ విషెస్ చెప్పిన వారి వల్ల మరింత ప్రత్యేకంగా మారింది. నాకు కాల్స్, మెసేజ్‌లు, పోస్టుల ద్వారా విషెస్ చెప్పిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. మీరు చూపించిన ప్రేమ నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది" అంటూ రవీంద్ర తన పోస్టులో పేర్కొన్నారు. అనంతరం 'మైసా' చిత్రం గురించి ప్రస్తావిస్తూ.. "మా ప్రయాణంపై నమ్మకం ఉంచి, 'మైసా' చిత్రాన్ని ఇంతగా ఆదరిస్తున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. మీ ప్రోత్సాహం మాటల్లో చెప్పలేనిది. ఈ కల నిజం కావడానికి అండగా నిలిచిన నా టీమ్, కుటుంబం, స్నేహితులు, ముఖ్యంగా రష్మిక మందన్న గారికి నేను ఎంతో రుణపడి ఉంటాను" అని ఆయన వివరించారు. రష్మిక గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, "ఈ సినిమాను నమ్మి, ఎంతో విశ్వాసంతో నిలబడిన రష్మిక గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. 'మైసా' కోసం ఆమె ఎంతో నిజాయితీ, అంకితభావం, హృదయంతో పనిచేశారు. ఆమెతో కలిసి పనిచేయడం నాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఈ ప్రయాణంలో ఆమె ఒక ముఖ్యమైన భాగం కావడం సంతోషంగా ఉంది" అని రవీంద్ర పుల్లే తెలిపారు. "మీ అందరి ప్రేమ నన్ను మరింత బాధ్యతాయుతంగా ఉండేలా చేస్తుంది. మెరుగైన పని చేయడానికి నన్ను ప్రోత్సహిస్తుంది. మరిన్ని మంచి కథలతో మీ ముందుకు వస్తాను. ఈ ప్రయాణంలో అందరం కలిసి ముందుకు సాగుదాం" అని చెబుతూ ఆయన తన పోస్టును ముగించారు. ప్రస్తుతం రవీంద్ర పుల్లే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# స్టైలిష్ అవతార్‌లో రాశి ఖన్నా..

## మోనోక్రోమ్ ట్రెండ్ సెట్!



టాలీవుడ్ లోనే కాక బాలీవుడ్ చిత్ర పరిశ్రమలలో పవర్-డ్రెస్సింగ్ గోల్స్‌ను సెట్ చేస్తూ అలరిస్తున్న బ్యూటీ రాశి ఖన్నా, తాజాగా తన స్టైలిష్ ఫోటోలతో సోషల్ మీడియాను ఊపేస్తోంది. షార్ప్‌గా ఉన్న క్లాసీ వైట్ బ్లేజర్ మిని డ్రెస్‌లో ఆమె ఇచ్చిన కాన్ఫిడెంట్ అండ్ రాయల్ పోజులు నెటిజన్లను అవాక్కయ్యేలా చేస్తున్నాయి. మోడర్న్ టచ్‌తో ఉన్న ఈ మోనోక్రోమ్ అవతార్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతూ ఫ్యాన్స్ మనసులను కొల్లగొడుతున్నాయి..ఆ విశేషాలు చూద్దాం.. తాజా స్పెషల్ ఫోటోషూట్ కోసం రాశి ఖన్నా ప్రసిద్ధ స్టైలిస్ట్ షీఫా జే గిలానీ డిజైన్ చేసిన వైట్ బ్లేజర్ మిని డ్రెస్‌ను ఎంచుకుంది. ఇక ప్లంగింగ్ నెక్‌లైన్, స్ట్రక్చర్డ్ షోల్డర్స్‌తో ఉన్న ఈ వైట్ అవుట్‌ఫిట్‌లో రాశి ఎంతో ఎలిగంట్‌గా కనిపిస్తోంది. దీనికి తగ్గట్టుగా సాఫ్ట్ రెట్రో వేవ్ బ్యాంగ్స్, వార్మ్ బ్లష్ టోన్స్, నూడ్ లిప్‌స్టిక్ జత చేసి ఆమె ఇచ్చిన రాయల్ లుక్ ఈ ఫోటోషూట్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది సోషల్ మీడియాలో ఈ గ్లామరస్ పిక్స్ షేర్ చేస్తూ రాశి ఖన్నా "మీరు సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తూ ఉన్న సమయంలో.." అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ పోస్ట్ చూసిన అభిమానులు "స్టన్నింగ్", "బ్యూటిఫుల్ ఐకాన్", "ఫ్యాషన్ క్వీన్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. వరుస విజయాలతో సక్సెస్ ట్రాక్: ఇక 'యోధ', 'అరన్మనై 4', 'ది సబర్మతి రిపోర్ట్' వంటి సినిమాల్లో విభిన్న పాత్రలు పోషించి మంచి విజయాలు అందుకుంది రాశి. నటిగా తనలోని వైవిధ్యాన్ని చూపుతూనే, మరోవైపు హెవీ ఫ్యాషన్ ఎడిటోరియల్ షూట్స్‌తో సౌత్‌లోనే కాకుండా బాలీవుడ్‌లోనూ టాప్ స్టైల్ ఐకాన్‌గా గుర్తింపు తెచ్చుకుంది.

# రణబాలి నుంచి మెలోడీ సర్ప్రైజ్..



టాలీవుడ్ మోస్ట్ హిట్ పేయిర్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కాంబినేషన్‌లో వస్తున్న సరికొత్త పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీగా నిర్మిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి "ఏందయ్యా స్వామి" అనే బ్యూటిఫుల్ లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. 1850ల కాలం నాటి పల్లెటూరి వాతావరణం, నూతన దంపతుల ముద్దుల అనుబంధాన్ని చాటే ఈ పాట వినగానే శ్రోతలను మంత్రముగ్ధులను చేస్తోంది. ాూ్రీంశీ =ఝ౦ - నాని సినిమాల్లో ఇప్పటివరకు ఇలాంటి విలనే లేడా? రాయల్ మ్యాజిక్‌లా విజయ్-రష్మిక కెమిస్ట్రీ: 'రణబాలి' సినిమాలో విజయ్ దేవరకొండ రణబాలిగా, రష్మిక మందన్న జయమ్మగా నటిస్తున్నారు. ఈ "ఏందయ్యా స్వామి" పాట వీరిద్దరి పెళ్లి వేడుక నేపథ్యంతో పాటు నూతన దంపతుల మధ్య ఉండే అమాయకమైన ప్రేమను, సాన్నిహిత్యాన్ని ఎంతో అందంగా చూపుతోంది. ఇక 19వ శతాబ్దపు తెలుగు సాంప్రదాయ పెళ్లి వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించిన తీరు, వారిద్దరి మధ్య ఉన్న హిట్ కెమిస్ట్రీ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అజయ్-అతుల్ దివ్యమైన సంగీతం: ఈ పాటకు ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన స్వరాలు ప్రధాన బలం. పల్లెటూరి జానపద శైలి, ఆధునిక మెలోడీ ట్యూన్స్ కలబోతగా రూపొందిన ఈ పాట వినగానే రిపీట్ మోడ్‌లో పెట్టుకునేలా ఉంది. శ్వేతా మోహన్, అజయ్ గోగావాలే తమ తియ్యని గొంతుతో ఈ మెలోడీకి ప్రాణం పోయగా, సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం నూతన దంపతుల అనురాగాన్ని ఎంతో చక్కగా ఆవిష్కరించింది. ఈ పాట పూర్తి స్థాయిలో విడుదలకాక ముందే, దీనికి సంబంధించిన చిన్న వెడ్డింగ్ ప్రోమో సోషల్ మీడియాను ఊపేసింది. ఇప్పుడు ఫుల్ లిరికల్ సాంగ్ రావడంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. విజువల్ గ్రాండియర్, ఎమోషనల్ స్టోరీ టెల్లింగ్, అద్భుతమైన మ్యూజిక్ కలగలిసి ఈ పాటను ఒక టైమ్‌లెస్ లవ్ యాంథమ్‌గా మార్చేశాయి. అక్టోబర్ 16న థియేటర్లలోకి రణబాలి: ఇప్పటికే "ఏందయ్యా స్వామి" పాటతో శ్రోతల మనసు దోచుకున్న 'రణబాలి' చిత్రంపై అంచనాలు తారస్థాయికి చేరాయి. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పాన్-ఇండియా చిత్రం అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. ఇక విజయ్-రష్మిక మ్యాజిక్ మళ్లీ రిపీట్ కావడం ఖాయమని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com